




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం








•సంపుటి : 4 •సంచిక : 239 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 26 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


## ఇక,ఆక్రమణలకు చెక్..

# ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు రంగం రెడీ!

**అక్షరవిజేత తెలంగాణ :** హైదరాబాద్ సహా.. చుట్టుపక్కల ప్రాంతాల్లోని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇక, ఆక్రమణలకు అవకాశం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఫుల్ ట్యాంక్ లెవిల్(చెరువులు, నదుల పూర్తిస్థాయి నీటి మట్టం చేరే ప్రాంతాలు)ను నిర్ధారించాలని సర్కారు ఆదేశించింది. దీంతో హైదరాబాద్ సహా.. చుట్టుపక్కల ఉన్న ఐదు జిల్లాల(రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మేడ్చల్, యాదాద్రి) పరిధిలో ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించేందుకు కలెక్టర్లు సిద్ధమయ్యారు. దీనిని పూర్తి చేసి.. సంబంధిత ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో ఇకపై ఆయా ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలను చేపట్టేందుకు వీలు ఉండదు.

### ఏంటీ ఎఫ్‌టీఎల్?

అసలు ఎఫ్‌టీఎల్ అంటే ఏంటనేది చాలా మందికి తెలియని విషయం. సాధారణంగా ఒక చెరువు, లేదా నది పూర్తిస్థాయిలో నీటిని తీసుకునేందుకు, పారేందుకు స్థలాన్నితీసుకుంటుంది. అది ఎంత వరకు అయితే.. నీటిని తీసుకునే అవకాశం ఉంటుందో అంత వరకు స్థలాన్ని వదిలి పెట్టాలి. దీనినే ఫుల్ ట్యాంక్ లెవిల్(ఎఫ్‌టీఎల్)గా పేర్కొంటారు. అయితే.. ఇలా నదులు, చెరువులు స్వేచ్ఛగా నీటిని తీసుకునే అవకాశం లేకుండా.. ఆయా ప్రాంతాలను ఆక్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యావరణ ముప్పు ఏర్పడి, నీరు పారక చిన్నపాటి వర్షానికే హైదరాబాద్ మునిగిపోతోంది. ఈ నేపథ్యంలోనే సర్కారు ఎఫ్ టీఎల్ నిర్ధారణకు రంగం రెడీ చేసింది.

### అభ్యంతరాలకు గడువు..

ఐదు జిల్లాల పరిధిలో ఇప్పటికే 71 చెరువులకు ఎఫ్ టీఎల్‌ను నిర్ధారించారు. ఈ క్రమంలో వీటిపై అభ్యంతరాలు చెప్పేందుకు నెల రోజుల సమయం ఇచ్చారు. ఎవరైనా.. తమ సొంత స్థలాలను ఈ ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్నట్టుగా గుర్తిస్తే.. వాటి వివరాలను ఆధారాలతో సహా అధికారులకు అందిస్తే.. ఆయా స్థలాలను ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి తప్పించే అవకాశం ఉంది.

### 2010లోనే ఏర్పాటు..

వాస్తవానికి హైదరాబాద్ పరిధిలో చెరువులు, సరస్సులు, నదులను పరిరక్షించేందుకు 2010లోనే సర్కారు నడుం బిగించింది. ఈ క్రమంలోనే చెరువులు/ సరస్సుల పరిరక్షణ కమిటీ(ఎల్ పీసీ)ని ఏర్పాటు చేసింది. ఈ కమిటి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను గుర్తించాల్సి ఉంటుంది. అయితే.. వివిధ కారణాలతో కమిటీ పూర్తి స్థాయిలో పనిచేయలేక పోయింది. దీంతో ఆక్రమణలు జోరుగా పెరిగిపోయాయి. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి సర్కారు వస్తూ వస్తూనే హైడ్రాను తీసుకువచ్చి.. ఆక్రమణలు తొలగించే పని ప్రారంభించింది.



### బఫర్ జోన్ పరిధి ఎంత?

ఏ నదికైనా, చెరువుకైనా.. బఫర్ జోన్(సరిహద్దు ప్రాంతం) నిర్ణయిస్తారు. ఇది 50 మీటర్ల వరకు ఉంటుంది. 2016లో పురపాలకశాఖ ఇచ్చిన జీవో–7 ప్రకారం సరిహద్దులను నిర్ణయించే అధికారం జలవనరుల శాఖకు ఉంటుంది. 10 హెక్టార్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న సరస్సులు, చెరువులు, కుంటల్లో 30 మీటర్ల వరకు బఫర్‌జోన్ ఉంటుంది. ఈ 30 మీటర్లలో కూడా 12 అడుగుల వరకు నడక మార్గం, సైక్లింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేయొచ్చు. ఇలా.. ఆయా చెరువులు సరస్సుల పరిధిని బట్టి బఫర్ జోన్ నిర్ణయిస్తారు.

## పేద విద్యార్థులకు అండగా నిలిచిన డిఎస్

**– మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



**అక్షర విజేత నిజాంబాద్ సిటీ :** మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి డి శ్రీనివాస్ హయంలో జిల్లా అభివృద్ధి తోపాటు విద్యాబి వృద్ధి జరిగిందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్లో ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి హాజరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి శ్రీనివాస్ హాయంలోనే అభివృద్ధితో పాటు విద్యా రంగానికి పెద్ద పీట వేశారని, వేద విద్యార్థులకు అండగా ధర్మపురి శ్రీనివాస్ నిలిచారని అన్నారు.క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, ఒత్తిడి దూరమవుతుందని, ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడా కారులను ప్రోత్సహించడంతోపాటు స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మరమ్మతులు పూర్తయ్యాయన్నారు. నూతన స్టేడియం నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేశ్ రెడ్డి, భక్తవత్సలం, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వేణురాజ్, నిర్వాహకులు సాయిలు, పీఈటీల సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రెండురోజులు భారీ వానలే..

## ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..



**అక్షరవిజేత తెలంగాణ :** తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళా ఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తుందని పేర్కొంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తం ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది దక్షిణం వైపు వంగి ఉందని తెలిపింది. దాంతో బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు భారీ వర్షాలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, ఖమ్మం, మహబూబాబాద్, జనగాంతో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## హైడ్రాకు 169 మందిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**అక్షరవిజేత తెలంగాణ :** హైడ్రాకు మంది సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. 169 మందిని డెప్యూటేషన్‌పై నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది సీఐలు, 16మంది ఎస్ఐలు, 60 మంది పోలీస్ కానిస్టేబుల్స్‌ని నియమించింది. అలాగే, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లను హైడ్రాకు డిప్యూటేషన్‌పై సిబ్బందిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇదిలా ఉండగా.. హైడ్రా మూసి నది ఆక్రమణల కూల్చివేతలపై దృష్టి సారించింది. ఇప్పటికే అధికారులు 1,350 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇండ్లకు మార్క్ చేసింది. మరో వైపు కలెక్టర్లు, అధికారులు మూసి నిర్వాసితుల ప్రాంతాల్లో పర్యటించారు. మూసి ఆక్రమణల వివరాల ఇప్పటికే రెవెన్యూ, హైడ్రా అధికారులు సేకరించారు. శని, ఆదివారాల్లో భారీగా మూసి ఆక్రమణల కూల్చివేయనున్నారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ ప్రాంతాల్లో మూసిని ఆనుకొని ఆక్రమణలను కూల్చివేసేందుకు హైడ్రా రంగం సిద్ధం చేసింది.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి



**అక్షర విజేత రామకృష్ణాపూర్** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు.పూర్వ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఏకాత్మ మానవదం అంత్యోదయ చిట్ట చివరి పేద వారికి సంక్షేమ పథకాలు అందడం లక్ష్యంగా నిరంతరం ఈ దేశం కోసం ధర్మం కోసం అవినీతి లేని సమాజం కోసం ఎనలేని కృషిచేసిన వారి నాయకత్వంలో ఎదిగి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానాన్ని అధిరోహించుట కోసం కృషి చేస్తున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరికీ ఈ దేశం కోసం నిత్యం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకులకు అందరికీ మనమందరం కూడా నివాళు లర్పించడం మన ధర్మం దాన్ని మనం ప్రతి ఏటా పోలింగ్ బూత్ లో జరపవలసిన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేముల అశోక్,బిజెపి రాష్ట్ర నాయకులు ఆర్మూల పోశం, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర చారి,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్. బిజెపి పట్టణ కార్యదర్శి జిడి ప్రభాకర్. బిజెపి ప్రధాన నాయకులు మోత్కూరు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ108వ జయంతి వేడుకలు



**అక్షర విజేత, మానకొండూరు:** మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జన సంఘ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి భారతీయ జన సంఘను ముందుకు నడిపించారు. ఏకాత్మ మానవతా వాదం సిద్ధాంతాన్ని రూపొందించి జనసంఘకు ఒక గొప్ప సిద్ధాంతకర్త అయ్యారు. ఇప్పటికీ బీజేపీ అతని సిద్ధాంతాలనే అనుసరిస్తుందని అన్నారు. అనంతరం మానకొండూరు, చెంజర్ల, గట్టుదుద్దనపల్లి, గ్రామాలలో సభ్యత్వాలను నిర్వహించారు. బిజెపి సభ్యత్వాలను వేగవంతం చేయాలని జిల్లాలో మానకొండూరు మండలం మొదటి స్థానంలో నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ఫిలిం బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి, బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణచారి, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి నందగిరి బలరాం, బీజేవైఎం మండలాధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్క సుమతి, కిసాన్ మోర్చా ఈస్ట్ జోన్ అధ్యక్షులు మాచర్ల కోటేశ్వర్, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్, సీనియర్ నాయకులు బోళ్ళ రఘు, పోలింగ్ బూత్ అధ్యక్షులు దొంగల శ్రీధర్, ఆదిమూలం శ్రీనివాస్, బొల్లబత్తుల సదానందం, కోల శ్రీనివాస్, మంద శ్రీనివాస్, పోచంపల్లి రాజు, నాయకులు ఆదిమూలం శంకర్, కొట్టే శ్రీనివాస్, వనం సంపత్, రాజమౌళి, సాయి, మోషే, సంపత్ పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**అక్షర విజేత, కరీంనగర్:** వచ్చే నెల 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నామని, వృద్ధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసం పొందాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రాండ్ పేరెంట్స్ డే, వాక్ థాన్ కార్యక్రమాల్లో వృద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల బాధ్యులు వుచ్చిడి మోహన్ రెడ్డి, సముద్రాల జనార్ధన్ రావు, కేశవరెడ్డి, సిడిపిఓ సబిత పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీ, ఎమ్మెల్యే లకు వినతి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలో నూతన కూరగాయల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిలకు నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరుతూ ఎంసీపీఐ యూ నాయకులు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల చరిత్ర గల బెల్లంపల్లిని తరతరాలుగా అభివృద్ధికి నోచుకోనివ్వకుండా వెనుక పడేస్తున్నారని అన్నారు.

అన్ని అర్హతలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా కావలసిన బెల్లంపల్లిని జిల్లా కాకుండా, బెల్లంపల్లికి వచ్చిన ఆర్టీసీ డిపోను, సింగరేణి జీఎం కార్యాలయంను వేరే చోటికి తరలించారన్నారు. అధికారుల అలసత్వం, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల బెల్లంపల్లి అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఈ ప్రాంతం ఎస్సీ,ఎస్టీ ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతం అని వెంటనే ఇక్కడ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్ కుమార్, రాజశేఖర్, ఆనంద్, శేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల..



**అక్షర విజేత/ మరికల్** పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను మరికల్ మండల ఎమ్మార్వో జమీల్ సార్ గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ ఎమ్మార్వో గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , మరికల్ మండల కమిటీ సభ్యులు పోలమేని రామకృష్ణ , రాజు , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**అక్షర విజేత నారాయణపేట /ధన్వాడ** ధన్వాడ జాతీయవాదాన్ని ఎలుగెత్తి చాటి చెప్పిన ఏకాత్మ సిద్ధాంతకర్త పండిత్
పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108 వ జయంతి వేడుకలు చేయడం జరిగింది ఈయొక్క కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పంది రామచంద్రి మరియు ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు మాకం సురేందర్ మరియు భూత్ అధ్యక్షులు మాదారం రవి కేంచే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం



**అక్షర విజేత నారాయణపేట/ధన్వాడ** ధన్వాడ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ధన్వాడ పట్టణంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పంది రామచంద్రి మరియు ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు మాకం సురేందర్ మరియు భూత్ అధ్యక్షులు మాదారం రవి కేంచే భాస్కర్ కుర్వ ఎర్రప్ప మేకానిక్ రాజు పాల రాము రజక శ్రీను తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# దిమ్మదుర్తి గ్రామం లో పండిట్ దీనదయాల్ జయంతి వేడుకలు



**అక్షర విజేత మామడ:** పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గా మండలం లోని దిమ్మదుర్తి గ్రామ బీజేపీ కార్యాలయం లో జిల్లా కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి పండిట్ దీనదయాళ్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా మండల అధ్యక్షులు పొన్నం సురేందర్ గౌడ్, దిమ్మదుర్తి గ్రామ బిజెపి నాయకులు భూషణ్, నవ కుమార్, వినయ్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డి మార్ట్ లో ఆకస్మికంగా తనిఖీలు

**-కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ సీజ్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట పట్టణంలో బుధవారం డి మార్ట్ ని వి.జ్యోతిర్మయి, జోనల్ ఫుడ్ కంట్రోలర్,సూర్యాపేట జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆర్ కిరణ్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు అనుమానిత ఆహార పదార్థాల షాంపిల్స్ లను సేకరించి ప్రయోగశాలకు పంపిస్తామని తెలపారు.అక్కడ లూస్ గా అమ్ముతున్న టీ పౌడర్ ని కల్తీ ఉన్నట్లు అనుమానించి శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ కు పంపిస్తున్నట్లు తెలపడం జరిగింది. ప్రయోగశాల నివేదికల ఆధారంగా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు .ఆహార పదార్థాలలో రంగులు హానికరమైన కెమికల్స్ ని ఉపయోగించరాదని యాజమాన్యంను హెచ్చరించారు. అలాగే వివిధ వ్యాపారులకు లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రతి ఒక్క ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సూచించారు. నాణ్యతలేని,శుభ్రత పాటించని పలు దుకాణాల వారికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్ట ప్రకారం షెడ్యూల్ 4 కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఫస్సై ప్రకారం పలు నోటీసులు జారీ చేసారు. తర్వాత కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ ని సీజ్ చేశారు.

# గౌడ సొసైటీ సంఘం సర్పంచ్ గా ఏకగ్రీవం



**అక్షర విజేత మరిపెడ:-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో బుధవారం గౌడ సొసైటీ సంఘం కులస్తులు అందరూ కలిసి గౌడ సొసైటీ సంఘ సర్పంచి ఏకగ్రీవంగా రేఖ శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ గ్రామంలో గౌడ సంఘ సొసైటీ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున అందరికీ ఎల్లవేళలా సంఘం తరఫున అందుబాటులో ఉంటానని సొసైటీ సంఘంలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతానని వారన్నారు. గౌడ సభ్యత్వం లేనివారు యువకులకు అర్హులైన ప్రతి ఒక్కరికి గౌడ సభ్యత్వం ఇప్పిస్తామన్నారు. గ్రామంలో గౌడ సంఘం సొసైటీలో ప్రతి సంవత్సరం దసరా ముందు గౌడ కులస్తులందరూ మిద్దెలు వేసి ప్రతి సంవత్సరం తాళ్లు పంచుకుంటారు ఆదివారం అది



సంఘం యొక్క ఆనవాయితీ అని అన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో పెద్ద గౌడ్ బోడపట్ల రవి , సారక్కల గౌడ్ రేఖ వెంకన్న, యూత్ అధ్యక్షులు బోడుపట్ల చిరంజీవి ఉపాధ్యక్షులు రేఖ నరేష్ ,బోడపట్ల అశోక్, రేఖ ప్రవీణ్ కుమార్ గ్రామ గౌడ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుని కలిసిన రాంపూర్ గ్రామస్తులు



**అక్షర విజేత మామడ:** బుధవారం రోజున మండలం లోని రాంపూర్ గ్రామ ప్రజలు డీసీసీ అధ్యక్షులు కూచాడి. శ్రీహరి రావు ని కలిసి తమ గ్రామానికి రోడ్డు,కరెంటు సౌకర్యం కల్పించాలని మరియు కమ్యూనిటీ భవనము మంజూరు చేయాలని అడగడం జరిగింది. దీనికి శ్రీహరావు సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని పనులు పూర్తిగా అయ్యేటట్టు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలతో పాటు మామడ మాజీ జడ్పీటీసీ సంతోష్ రాథోడ్ మరియు మాజీ ఎంపీపి జైసింగ్ రాథోడ్ తదితరులు ఆయన్ని కలిన వారి లో వున్నారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఖబర్దార్

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను విమర్శించే స్థాయి ఆనంద్ కు లేదు**

**-కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావలి రమేష్ కుమార్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అసెంబ్లీ స్పీకర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావలి రమేష్ కుమార్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావలి రమేష్ కుమార్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధులతో మాట్లాడుతూ, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ నియోజకవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సౌమ్యుడనీ, ఇతరులకు ఇబ్బంది పెట్టే వ్యక్తి కాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అసెంబ్లీ స్పీకర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ నియోజవర్గానికి అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయలేదని అన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అసెంబ్లీ స్పీకర్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తారని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించే పరిస్థితిలో లేమని ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఆరోపణలు చేసే స్థాయి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తమ నాయకులను మోసం చేసింది మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అనీ అన్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి పై మార్పల్లి లో దాడి చేయించింది మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కాదా అని అన్నారు. మనసున్న నాయకుడి పై అనవసరమైన ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకునే పరిస్థితిలో లేరని, అసెంబ్లీ స్పీకర్ పై ఆరోపణలు చేసే ముందు ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు.

# త్వరలో కొత్త రేషన్ కార్డులు

**- లబ్ధిదారుల్లో  చిగురిస్తున్న ఆశలు**

**- ప్రభుత్వ పథకాలకు కీలకంగా మారిన రేషన్ కార్డు**



**అక్షర విజేత, మానకొండూరు:** తెలంగాణలో ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక చాలా రోజులు అవుతోన్న నేపథ్యంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను త్వరలోనే మంజూరు చేస్తామని ప్రకటించింది. ఆరేళ్ళ తరువాత ఎట్టకేలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు కసరత్తు మొదలైంది. రాష్ట్రంలో తొమ్మిది నెలల క్రితం ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు తాత్కాలిక కూపన్లు కలిగిన వారికి బియ్యం, నిత్యావసర సరుకులు సరఫరా చేస్తోంది...అయితే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ముడిపడటంతో కార్డుల జారీ అనివార్యంగా మారింది. దీంతో అక్టోబర్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరించి ఈ ఏడాది డిసెంబర్.. లేదా వచ్చే ఏడాది జనవరిలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వడానికి కసరత్తు చేయాలని సూచించారు. దీంతో అర్హుల్లో ఆశలు చిగురిస్తున్నాయి...

### 2021లో దరఖాస్తులు స్వీకరించిన

ఆహార భద్రత కార్డులో నమోదైన ప్రతీ వ్యక్తికి ఆరు కేజీల చొప్పున, అంత్యోదయ కార్డు కుటుంబానికి 35 కేజీలు, అన్నపూర్ణ కార్డు ద్వారా ఒక్కో సభ్యుడికి 10 కేజీల చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 2020 కరోనా నుంచి ఉచితంగా బియ్యం సరఫరా చేస్తున్నాయి. మరో వైపు ప్రతీ పథకానికి రేషన్ కార్డులు ప్రామాణికం కావడంతో ప్రతి నెలా దరఖాస్తులు చేసుకునే వారుంటున్నారు. అయితే, బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. కేవలం మార్పులకు అవకాశం కల్పించింది...

### అక్టోబర్ 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ

కొత్త రేషన్ కార్డుల జారీ కోసం అక్టోబర్ 2వ తేదీ నుండి దారులక స్వీకరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. ఈ మేరకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు..ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పొందాలంటే లబ్ధిదారులకు రేషన్‌కార్డు తప్పనిసరిగా మారింది. నిన్నటి వరకు సాగిన రైతు రుణమాఫీ పథకం మొదలుకుంటే.. రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, మహిళలకు ప్రతినెలా రూ.2,500, యువ వికాసం, గృహలక్ష్మి తదితర పథకాల వరకు అన్నింటికీ రేషన్‌కార్డే ప్రామాణికంగా మారింది. దీంతో రేషన్‌కార్డు కీలకంగా మారగా.. ప్రభుత్వ ప్రకటన వెలువడటమే తరువాయి. దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు సన్నద్ధమవుతున్నారు.

### తుదిదశకు విధి విధానాలు

ఇదిలా ఉండగా.. రేషన్‌కార్డుల జారీకి గతంలో గ్రామీణ, అర్బన్ ఏరియాలుగా వార్షిక ఆదాయ పరిమితి ఆధారంగానే తెల్ల రేషన్‌కార్డులు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, అర్బన్ రూ.2 లక్షల్లోపు ఆదాయాన్ని కార్డుల జారీకి ప్రాతిపదికగా తీసుకున్నారు. భూ విస్తీర్ణం తరి భూమి అయితే 3.5 ఎకరాలు, మాగాణి భూమి అయితే 7.5 ఎకరాలలోపు ఉండాలనే నిబంధనలు అమలు చేశారు. ఇప్పుడవే నిబంధనలు చేస్తారా? కొత్త మార్గదర్శకాలు నిర్దేశిస్తారా? అన్న అంశాలపై కూడా నేడోరేపో స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం

**పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్**



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ భారతదేశానికి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తత్వవేత్త ఆర్థికవేత్త సామాజిక శాస్త్రవేత్త.. చరిత్రకారుడు పాత్రికేయుడు రాజకీయ కార్యకర్తగా ఎన్నో అంశాలలో ఆయన సేవలు అందించారని వివరించారు.. ఏకాత్మ మానవతా వాదాన్ని ప్రతిపాదించిన వ్యక్తి అని కొనియాడారు.. ఆయన పలు రచనలు కూడా చేశారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్.. టెన్కటి మాజీ సర్పంచ్ సుధాకర్ . నాయకులు బుగుడాల కృష్ణ.. సుభాష్.. మంగలి కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు నూతన కార్యవర్గం ఏర్పాటు



**అక్షర విజేత కొండపాక** కొండపాక, కుకునూరుపల్లి మండలాల పిఆర్టియు మండల శాఖ కార్యవర్గాలను బుధవారం ఏర్పాటు చేశారు. కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశంలో రెండు మండలాలకు చెందిన కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. కొండపాక మండల అధ్యక్షుడిగా రామచంద్ర రెడ్డి, మహదేవ్ రాజు, కుకునూరు పల్లి మండల అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి , ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శశిధర శర్మ, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ పి ఆర్ టి యు విద్యారంగ సమస్యలపై పోరాడుతుందన్నారు. జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, అలాగే ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేకంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని 317 జీవో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు నర్రా భాస్కర్ రెడ్డి, పురుమాండ్ల రామచంద్రారెడ్డి, లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోగన్ పల్లి గ్రామంలో మహాలక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్స్ అందజేసిన జువ్వడి నర్సింగారావు



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే సిలిండర్ కు సంబంధించిన ప్రొసీడింగులను పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ నర్సింగ్ రావు . ఈ సందర్భంగా నర్సింగ్ రావు కు శాలువాతో ఘనంగా సన్మానించిన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి . అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు దానిలో భాగంగానే మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రభుత్వం చాటుకుందని పేర్కొన్నారు అదేవిధంగా రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం సైతం రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కర లింబాద్రి, బెజ్జారపు శ్రీనివాస్, అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్,యూత్ కాంగ్రెస్ కోరుట్ల మండల ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్, ఇంద్రాల హరీష్,ఏఎంసీ డైరెక్టర్ ఏనుగు బలవంత రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం నారాయణ, బద్దం గౌతంరెడ్డి, పోతవేణి శేఖర్ ,బూర్గుల శ్రీహరి,తెలు రాజు కుమార్,బూర్గుల సుదర్శన్, నక్క నరసయ్య, తెలు శ్రీనివాస్, ముత్యపు శేఖర్, కొమ్ముశంకర్, వేల్పుల అంబేద్కర్, ఎడుమల మురళీధర్ రెడ్డి, ఇంద్రాల అశోక్, బోయిని రమేష్, సట్టరాజేష్,కాంపెల్లి సంతోష్, ఏలేటి గోపాల్ రెడ్డి, బూర్గుల రాజలింగం, నక్కరాహుల్, నాయకులు రేషన్ డీలర్లు మరియు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అకాల మృతి



**అక్షర విజేత నర్సంపేట/** అనారోగ్యంతో మరణించిన నల్లబెల్లి మండలం గుండ్ల పహాడ్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్, సీనియర్ నాయకులు చల్లా యాదగిరి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. అనంతరం శోక సంద్రంలో ఉన్న చల్ల యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్ర లో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఎస్ఎస్ చైర్మన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ సిబ్బందికి పేస్కేలు వర్తింపచేయాలి

**–ఉపాధి హామీ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి...**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా చిలప్ చెడ్ మండలం ఎన్ఆర్ఈజీఎస్ (మహాత్మ గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ స్కీమ్) ఉపాధి హామీ ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేయాలని ఉపాధి హామీ తెలంగాణ అదనపు కార్యక్రమ అధికారుల రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి, చిలప్ చెడ్ ఏపీవో శ్యామ్ కుమార్ హైదరాబాదులో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 3874 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉపాధి హామీ సిబ్బందికి పేస్కేలు వర్తింప చేయాలని, కుటుంబ సభ్యులు చికిత్స కోసం 2 లక్షల నుండి 5 లక్షలు పెంచాలని ప్రతి ఆరు సంవత్సరాలు సీనియర్ ఉన్నవారికి అదనపు ఇంక్రిమెంట్ ఇవ్వాలని, సీనియారిటీ జాబితా ప్రకారం పదోన్నతులు వెంటనే చేపట్టి హొదాల మార్పు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాజ్ కుమార్, మెదక్ జిల్లా టిఏ సంఘం అధ్యక్షుడు రాజేష్, ఉపాధి హామీ కంప్యూటర్ మెదక్ జిల్లా అధ్యక్షుడు గిరి గౌడ్, ఈసీ భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరిన బీసీ నాయకులు

**–కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన – బీసీ రిజర్వేషన్ల పెంపు జరగాలి...**

**–బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**అక్షర విజేత నర్సంపేట/** హైదరాబాద్ లోని బేగంపేటలో ఉన్న హొటల్ టూరిజం ప్లాజాలో బుధవారం జరుగుతున్న బీసీల రాష్ట్ర స్థాయి సమజాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం జరిగిన బీసీల రాష్ట్ర స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని వివిధ మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ లు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్జ మాట్లాడుతూ హైద్రాబాద్ లోనీ బేగంపేట టూరిజం ప్లాజా హొటల్ లో బీసీఏ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల రాష్ట్రస్థాయి సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్నారని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడంతోవిషయం తెలుసుకున్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంఘం నాయకులతో చర్చించి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజానీకానికి సెప్టెంబర్ 25 న కులగనన మార్చ్ ను బీసీల రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంగా మార్చడం జరిగిందని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారని అన్నారు. అత్యంత కీలకంగా జరిగే ఈ సమావేశానికి రాష్ట్రంలోని బీసీ మేధావులు, వివిధ బీసీ సంఘాల నేతలు, కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లాలోని పలు మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ నాయకులు హైదరాబాద్ కు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బీసీ లకు మాట ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్, గీసుగొండ మండల నాయకులు కర్ణకంటి గణేష్ చారి నాయకులు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కలకొండ సత్యం, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వీరకోటి, వీరభద్రయ్య, సునీల్, సంపత్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్నిపురస్కరించుకొని టూరిజం వీక్ సందర్భంగా హెరిటేజ్ వాక్.

**–జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్శన**

**–జిల్లాలోని సుందర దృశ్యాలను గతంలో చూడలేకపోయాం. జిల్లా కలెక్టర్కు తెలిపిన విద్యార్థులు.**




**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** పర్యాటక కేంద్రాల సందర్శనకు బయలుదేరిన బస్సులను ప్రారంభించిన డి ఈ ఐ ఓ, డి ఈ ఓ. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్శనకు వెళుతున్న బస్సులను జండా ఊపి ప్రారంభించిన డి ఈ ఐ ఓ బాలు నాయక్, అశోక్ కుమార్,. బుధవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కాలేజీ నుండి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి బయలుదేరిన విద్యార్థిని విద్యార్థులు మన మనఊరి ప్రకృతి అందాలు మనం చూసామా జిల్లాలోని చింతలపాలెం మండలంలో గల పులిచింతల ప్రాజెక్టు పిల్లలమర్రి శివాలయం, దురాశ పల్లి లోని లింగమంతుల స్వామి దేవాలయం, నాగారం మండలంలోని ఫణిగిరి లో గల బుద్ధిష్ట్ మ్యూజియం, మూసీ నది, చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ, మట్టపల్లి లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, పాలకీడు మండలంలోని జాన్పాడుదర్గా, హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ లోగల అనంత పద్మనాభ స్వామి దేవాలయం, జాజిరెడ్డిగూడెం మండలంలోని అరవపల్లి గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం. వీటన్నింటిని ప్రపంచ పర్యాటక దినోత్సవ వారంలో భాగంగా పాఠశాల విద్యార్థులను మన జిల్లా చరిత్ర తెలిసే విధంగా పర్యాటక కేంద్రాల సందర్శనకు ది 25, 26 ,27, మూడు రోజులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని విద్యార్థులకు ఇట్టి అవకాశాన్ని కల్పించినట్లు డీఈవో అశోక్ కుమార్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉండుగొండ సందర్శన అనంతరం తిరిగి వస్తుండగా శ్రీ మేధా జూనియర్ కాలేజ్ నారాయణ జూనియర్ కాలేజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, శ్రీనిధి జూనియర్ కాలేజ్, శ్రీలక్ష్మి వెంకట వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ జూనియర్ కాలేజీ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా కలెక్టర్ ను కలిశారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా మన జిల్లాలోని ప్రకృతి అందాలను గతంలో ఎప్పుడూ చూడలేదని ఈ అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా కలెక్టర్కు వారు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలు జాగ్రత్తగా సందర్శించాలని ఇక్కడ ఉన్న కోనేరులలో దిగవద్దని మీకు ఎలాంటి అనుమానం ఉన్న ఇక్కడ ఏర్పాటు చేసిన గైడ్ ని అడిగి తెలుసుకోవచ్చని జాగ్రత్తగా చూసి తిరిగి వెళ్లాలని కలెక్టర్ వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి యాదయ్య సిహెచ్ కృష్ణ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ నవీన్ అధికారులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఉద్యమకారులకై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన

# వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

**- తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్**



**అక్షర విజేత నర్సంపేట/** తెలంగాణ జన సమితి డివిజన్ కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అధ్యక్షతన ఎన్నికల సమయంలో ఉద్యమకారులకై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ అంబటి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు దానితోపాటు 25 వేల పెన్షన్ విధానాన్ని మరియు విద్యా వైద్యంలో ఉచిత ఉచిత సేవలు మరియు ఉచిత రవాణా సౌకర్యం పాసులు ఉద్యమకారులుగా ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు ఇస్తూ వారికి ప్రతి ప్రభుత్వ శాఖలలో గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ ఫలాలలో ప్రతీక అవకాశం కల్పించాలని మొదలగు ఉద్యమకారుల డిమాండ్లను అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ గుంటి రామచందర్ బోనగాని రవీందర్ సోల్తి సాయికుమార్ మహమ్మద్ సందాని సాంబరాది మల్లేశం గుంటి సంజీవ తదితరులు పాల్గొన్నారు

# చారిత్రాత్మక సందర్శనీయ క్షేత్రం ఉండ్రుగొండ గిరిదుర్గం

**-ప్రకృతి రమణీయతకు నిలువెత్తు సాక్ష్యం**

**-చారిత్రక ఆనవాళ్లు శిథిల ప్రాకారాల ఆనవాళ్ళ**

**-పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి**

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్.**

**-పూర్ణకుంభంతో స్వాగతం పలికిన కమిటీ సభ్యులు..**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ఎత్తైన కొండలు... చుట్టూ ప్రాకారాలు... భారీ దర్వాజలు... శత్రు దుర్భేద్య నిర్మాణాలు... పురాతన కట్టడాలు... పదుల సంఖ్యలో కోనేరులు... కొలువుతీరిన దేవాది దేవుళ్ళు.. చుట్టూ పచ్చదనం, గలగల పారుతున్న నీరు.. పక్షుల కిలకిల రావాలు... మనసు పులకరించి తన్మయత్నం పురాతన ప్రాంతంగా గుర్తింపు పొందిన ఉండ్రు గొండ గిరిదుర్గం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం చివ్వెంల మండలం ఉండ్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన నాని ఆయన పరిశీలించారు. దేవస్థాన కమిటీ జిల్లా కలెక్టర్ తెజస్ ను పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఇతర ఆలయాలు, కోనేరులు, కట్టడాలు, చారిత్రక ప్రాకారాలను కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవా

# మద్యం, మనీ ,గుండా గిరి దందా రాజకీయాలకు చర మ గీతం పాడాలి .కొత్తతరం రాజకీయ నాయకత్వం ఎదగాలి. ధర్మార్జున్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** నేడు రాజకీయాల్లో కొనసాగుతున్న మద్యం, మని, గుండా గిరి , దందా రాజకీయాలకు చర మ గీతం పాడాలని తెలంగాణ జనసమిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ పిలుపునిచ్చారు. ఈరోజు నేమ్మికల్ లోజరిగిన తెలంగాణ జన సమితి ఆత్మకుర్ మండల పార్టీ ప్లీనరీ లో ముఖ్య అతిథిగా పాల్గొని మా ట్లాడుతూ ప్రజలు కేంద్రంగా ప్రజల కోసం పని చెసే కొత్త తరం రాజకీయ నాయకత్వాన్ని తయారుచేసి పారదర్శకత్వం కూడుకున్న ప్రజాస్వాంక సంస్కృతిని సామాజిక న్యాయాన్ని సాధించడమే తమ లక్ష్యమని ధర్మార్జున్ తెలిపారు. తాను నియోజకవర్గంలో సేంద్రీయ వ్యవసాయం లాంటి ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య రాజకీయాల కొరకు గ్రామాలలో విద్యావంతులైన తటస్తులైన కొత్త తరాన్ని ప్రోత్సహిస్తు జనసమితి పార్టీ నీ బలోపేతం చేస్తున్నామ ని తెలిపారు. ఇది కొంతమందికి జీర్ణం కాకపోవచ్చు.ఇది కొంతమందికి అర్థం కాకపోవచ్చు నదురాయకపోవచ్చు కానీ దీర్ఘ కాలిక లక్ష్యంతో తాను నియోజకవర్గంలో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు .స్వర్గీయ జయశంకర్ సార్ అందించిన సైదాంతిక స్ఫూర్తి తో పాటు ప్రజాస్వామ్య రాజకీయాల కొరకు పోరాడి న విప్లవ ప్రజాస్వామిక ఉద్యమకారులని ఆదర్శంగా తీసుకొని తాము ముందుకు సాగుతామని ఆయన అన్నారు.. మారాల్సింది పాలకులు మాత్రమే కాదని పాలన రాజకీయ విధానాలని ఆ వైపుగా ప్రజలను సమాయత్తం చేయుట కొరకు తెలంగాణ ఉద్యమ నేత కోదండరాం గారు చేపట్టిన ఈ మహా యజ్ఞంలో దీర్ఘకాలి క యుద్ధంలో ప్రతి కార్యకర్త సైనికు డి లా పోరాడాలని ఆయన కోరారు. మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డు శంకర్ లీగల్సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్ కో కన్వీనర్ వీరేష్ నాయక్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ మండల పార్టీ కోఆర్డినేటర్ జాతోత్ శ్రీనివాస్ రైతు సమితి నాయకులు పండు రాములు గౌడ్ సామ శ్రీనివాస్ రెడ్డి తగుల జనార్ధన్ వర్రె సైదులు యాదవ్, ముద్దం జాన్ రెడ్డి ,పుప్పాల సాయి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ప్లీనరీ కొన్ని తీర్మానం ఆమోదించడం జరిగింది.

# స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు బాలు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** స్వర్ణ మే తప్ప మరణం లేని గాయకుడు పద్మశ్రీ పండితారాధ్యుల బాల సుబ్రమణ్యం అని సుధాకర్ పీవిసి అధినేత మీలా మహదేవ్,మనం వికాస వేదిక అద్యక్షులు పెద్ది రెడ్డి గణేష్ అన్నారు.బుదవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ లో బాలసుబ్రమణ్యం 4 వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు నేడు ఆయన వర్ధంతి జరుపుకుంటున్నారని తెలిపారు. 19 భాషల్లో 50 వేల పాటలు పాడి 3 తరాలకు ఆయన తన గాత్రాన్ని అందించారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న మహానేత ఆయనని కొనియాడారు. ఎస్పీ బాలసుబ్రమణ్యానికి సూర్యాపేట సుధా బ్యాంకుకు సుధాకర్ పివిసికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో ప్రారంభమై అర్ధరాత్రి మీ గుడిలోనూ ఏ వీధిలోను ఓ లాలి పాట తోనే ఆయన ప్రస్థానం ఉందన్నారు. మానవ జీవన స్రవంతి లో ఆయన పాట ఒక భాగము అని అన్నారు. అలాంటి మహానుభావుని స్మరించుకోవడం సంగీత అభిమానులకు బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు డైరెక్టర్లు కక్కిరేనీ చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, . పొనుగోటి నిర్మల, ఇరిగి కోటేశ్వరి,గెల్లి అంజన్ ప్రసాద్,గుండా రమేష్, మహంకాళీ సోమయ్య, కర్నాటి కృష్ణ,చారి తదితరులు పాల్గొన్నారు...

# వరి పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలంలోని కొండపాక మరియు మర్పడగ గ్రామాల్లో పలు రైతులకు చెందిన పత్తి వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. గజ్వేల్ ఏ డి ఏ ఎల్ బాబు నాయక్ మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ కలిసి వివిధ రైతులకు సంబంధించిన పత్తి వరి పంటలనుపరిశీలించారు.

ఆగస్టు చివర వారంలో సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు చీడపీడల బెడద పెరిగిందన్నారు. నివారణ కోసం వారు రైతులకు తగు సూచనలు చేశారు. వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులుకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 13:0:45 వేసుకోవాలని అలాగే పత్తిలో రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉండటంతో వాటికి ఇమిడాక్లోపెడ్ ఏనబై ఎం ఎల్ ఎకరానికి డిఫెంతిరోన్ 250 గ్రాములు ఎకరానికి వేసుకోవాలని సూచించారు. అలాగే వరిలో ఆశించే వరి కంకి నల్లికి ఓవరాన్ 100 ఎం ఎల్ ఎకరానికి వాడాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు ఉన్నారు.

# మహా రుద్రాభిషేకం ఆహ్వాన పత్రిక డీఈఓకు అందజేత



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ఈనెల అక్టోబర్ 27 న హుజూర్నగర్లోని నిర్వహించే మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో భాగంగా సోమవారంలో కలెక్టర్ కార్యాలయంలో డీఈవో అశోక్కు మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం కమిటీ నిర్వహణ సభ్యులు మాట్లాడుతూ.. మహా రుద్రాభిషేకం ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో గుండా శ్రీను, ప్రభాకర్, అశోక్, విజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**అక్షర విజేత కుల్కచర్ల** కుల్కచర్ల మండల పరిధిలో ఇప్పాయిపల్లి గ్రామంలో పౌష్టిక ఆహార మహొత్సవ కార్యక్రమాలను నిర్వహించారు అంగన్వాడీ టీచర్ అమృత మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని యుపిఎస్ లో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు విద్యార్థులకు అక్షరాభ్యాసం బాలలకు అన్న ప్రసన్న కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది గర్భిణీలకు బాలింతలకు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆహారం అవసరమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అమృత సిడిపిఓ మెరునిస సూపర్వైజర్ అంజమ్మ యాదమ్మ ప్రాథమిక పాఠశాల కాడ్యా ఏఎన్ఎం భారతి కేశమ్మ తదితరులు పాల్గొన్నారు

# అనుమానస్పదంగా మహిళ మృతి ?



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తేలు మహేశ్వరి 40 అనే మహిళ కు జ్వరం రావడంతో ఈనెల 19న దుద్దెడలోని ఆర్.ఎం.పి వద్ద చికిత్సకు వెళ్లారు. అక్కడ వైద్యం చేసినప్పటికీ పరిస్థితి విషమించడంతో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో అయ్యే ఖర్చులను భరించలేక తిరిగి మంగళవారం వంటిమామిడి ఆర్విఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. కాగా ఆర్.ఎం.పి వైద్యుని చికిత్స వికటించడం వల్లనే అనారోగ్యానికి గురైందని మృతురాలి భర్త నర్సింలు హైదరాబాదుకు వెళ్లిన సమయంలో ఆరోపించాడు. అప్పటినుంచి సదరు ఆర్ఎంపి వైద్యుడు అందుబాటులో లేకుండా వెళ్లిపోయాడు. వైద్యశాఖ అధికారులు సైతం వెళ్లి విచారణ వచ్చిన సమయంలో ఆర్.ఎం.పి అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రిని సీజ్ చేశారు. ఇకపోతే చికిత్స పొందుతూ మృతి చెందిన మహిళను బుధవారం ఇంటికి తీసుకు వెళుతున్న క్రమంలో దుద్దెడలో అంబులెన్స్ లోనే కొద్దిసేపు ఉంచారు. ఆర్ఎంపి వైద్యుని ఆసుపత్రి ముందు వేసి ఆందోళన కు ప్రయత్నం చేస్తున్న క్రమంలో విషయం తెలుసుకున్న పోలీసులు వెళ్లకుండా చూశారు. సుమారు రెండు గంటల తర్వాత ఏం జరిగిందో ఏమో కానీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతురాలి భర్త నర్సింలు అనారోగ్యంతోనే మృతి చెందినట్లు ఫిర్యాదు చేసినట్టు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# శ్రీవారి హుండీ లెక్కింపు



**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలకేంద్రంలో గుడెబాల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు జరిగింది స్వామి వారి హుండీ ఆదాయం సంవత్సరంకు గాను 3.96.995 రూపాయలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు ఈ కార్యక్రమం లో దేవాదయ అధికారులు పూజారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన తాళ్లపల్లి పర్శరాములు(40) తాగుడుకు బానిసై భార్యతో గొడవ పడి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పర్శ రాములు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గత సంవత్సరం నుంచి మద్యానికి బానిసై ఏమీ పని చేయకుండా తిరుగుతున్నాడు. ఈ విషయంలో 20 రోజుల క్రితం భార్య వాణి తో గొడవపడి కొట్టాడు. దాంతో ఆమె పుట్టింటికి జప్తి నాచారం వెళ్లిపోయింది. పరశురాములు ఈనెల 21న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదుతో త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి తల్లి, ముగ్గురు కుమారులు ఉన్నారు.

# హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు

**-రిజిస్ట్రేషన్ నిర్మాణాలకు మినహాయింపు ఇవ్వాలి**

**-రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు పంతంగివీరస్వామి గౌడ్.**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతుందని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చెరువులకు సమీపంలో ఉన్న రియల్ ఎస్టేట్ భూములకు హైడ్రా వల్ల ధరలు తగ్గాయని అన్నారు. ప్రభుత్వం నిజంగా చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను కూల్చాలి కానీ గత 50 ఏళ్లుగా పేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చడం సరికాదన్నారు.చెరువు కట్ట నుండి 30 మీటర్ల దూరం తర్వాతనే నిర్మించుకున్న నిర్మాణాలకు రిజిస్ట్రేషన్ తో పాటు ఇంటి పన్ను, పర్మిషన్ టాక్సులు కట్టుకున్నారని తెలిపారు. ఎఫ్ టి ఎల్ కు , బఫర్ జోన్ కు 30 మీటర్ల దూరం మాత్రమే నిబంధనలు ఉన్నప్పటికీ 200 మీటర్ల మేరకు అధికారులు మార్కింగ్ చేయడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. గత 50 సంవత్సరాల నుండి ప్రభుత్వ అనుమతులతో ఇల్లు నిర్మించుకొని ప్రభుత్వానికి ఇంటి పన్ను, కరెంటు బిల్లులు కడుతున్న వారు తమ ఇండ్లను కూల్చివేస్తే ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం హైడ్రాను తెచ్చి బడా నాయకులకు నోటీసులు ఇచ్చి, టైం ఇచ్చి కాలయాపన చేస్తూ వారిని కాపాడుతూ పేదల ఇళ్ళను మాత్రం గంట కూడా సమయం ఇవ్వకుండా కూల్చడం దుర్మార్గమన్నారు. చెరువులను, నాలాలను కబ్జాలు చేసిన వాటిని కూల్చివేయాలి తప్ప పేదల నిర్మించుకున్న ఇండ్లను కూల్చోద్దని ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. పేదలు బ్యాంకు లోన్ లు తనాక రిజిస్ట్రేషన్లు చేసుకొని అప్పులు తెచ్చుకొని జీవనం కొనసాగిస్తున్న వారు తమ ఇండ్లను కూల్చివేస్తే వారంతా రోడ్డున పడడమే కాక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందన్నారు. నాడు అధికారులు చేసిన నిర్లక్ష్యానికి నేడు పేదలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ప్రభుత్వం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలహాదారుడు మండాది గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న పట్టణ ఉపాధ్యక్షుడు అయితగాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టేటి కిరణ్ ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ గిరీశం సారగండ్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో గాంధారి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి మండల కేంద్రంలో భారీ ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో 2 లక్షల ఋణ మాఫీ చేస్తాం 15 వేలు ఎకరాకు రైతు పెట్టుబడి సాయం కింద ఆర్థిక సహాయం చేస్తాం అని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రుణమాఫీలో కొర్రీలు పెట్టి కేవలం రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేయడం సిగ్గుచేటు వెంటనే ఎటువంటి షరతులు లేకుండా లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి యాసంగి రభి సీజన్ల పెట్టుబడి సాయం వెంటనే రైతుల ఖాతాలలో వేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30 నాడు ఉదయం 10 గంటలకు గాంధారి మండల కేంద్రంలో భారీ ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది కాబట్టి గాంధారి మండలంలోని రైతు సోదరులు పెద్ద ఎత్తున వచ్చి ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాము

## కలెక్టర్ అభిలాష అభినవ్



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు,దివ్యాంగ, వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 1వ తేది వరకు వారం రోజులు వయోవృద్ధుల అవగాహన, వినోదాలవారంగా నిర్వహించాలని సూచించారు. వృద్ధాశ్రమాలలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తల్లి దండ్రుల పోషణ, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన ర్యాలీ, సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. తల్లి దండ్రుల పోషణ, సంరక్షణ చట్టం 2007 పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే ను నిర్వహించాలని, అక్టోబర్ 1 న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. వయోవృద్ధులకు ఆరోగ్య సంరక్షణ, సామాజిక భద్రత, చట్టపరమైన రక్షణ, న్యాయ సలహాలను అందించాలని సూచించారు. సమాజంలో వృద్ధులను గౌరవించాలని వారి శ్రేయస్సు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని వయవృద్ధుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి, శ్రేయస్సుకు కట్టుబడి ఉంటామని అధికారులు, వయోవృద్ధుల చేత ప్రతిజ్ఞ చేయించారు. వృద్దుల గౌరవం, శ్రేయస్సు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ నియమావళి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ వృద్ధులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, డీఈఓ రవీందర్ రెడ్డి, గ్రామీణ అభివృద్ధి సంస్థ పీడీ విజయలక్ష్మి, సీడీపీవో లు, సూపర్వైజర్లు, వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ ఎంసీ లింగాన్న, ఇతర అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను

# పూర్తి చేసి సాగు నీరు అందిస్తాం.

-శంకర సముద్రం పునరావాస సమస్యలు తీర్చి రిజర్వాయరు పెండింగ్ పనులు పూర్తి చేస్తాం.

-ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని వారం రోజుల్లో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా వనపర్తి జిల్లా కలెక్టరు కు ఆదేశం

-రాష్ట్ర నీటి పారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్ గాంధీ భీమా, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్ సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సంబంధిత శాసన సభ్యులతో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సందర్శించారు.

అందులో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కానయపల్లి గ్రామంలో శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు.

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనస భ్యులు జి. మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కొత్తకోట హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికి శంకర సముద్రం రిజర్వాయర్ ను చూపించారు.

రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిజర్వాయర్ గురించి వివరిస్తూ శంకర సముద్రం రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించవచ్చుని, కానీ చిన్న చిన్న సమస్యల వల్ల పూర్తి స్థాయిలో సాగు నీరు అందించలేక పోతున్నామని ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్ లో బండను తొలగించి వెడల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం రిజర్వాయర్ లో కానాయపల్లి పునరావాస కేంద్రం సమస్య ప్రధానంగా ఉందని, వారు గొప్ప మనసుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరావాసం కల్పించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు .

దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి వివరిస్తూ పునరావాస కేంద్రానికి 75 కోట్ల నిధులు అవసరం ఉన్నాయని అదేవిధంగా ఆనకట్టకు మరో 10 కోట్లు కేటాయిస్తే శంకర సముద్రం రిజర్వాయర్ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వవచ్చని మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న, పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ భీమా సాగునీ టి ఎత్తిపోతల పథకం లోని శంకర సముద్రం పునరావాస సమస్యలను పరిష్కరిస్తామనీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి పునరావాస కేంద్ర ఏర్పాటుకు, సాగునీటి కాలువల నిర్మాణానికి ఎంత నిధులు ఖర్చు చేస్తే అదనంగా ఎంత ఆయకట్టు కు సాగునీరు అందించగలం అనేది పూర్తి నివేదికలను సిద్ధం చేసి వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి నీ ఆదేశించారు. నివేదికలు అందిన వెనువెంటనే నిధులను మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్ సి (జనరల్) అనీల్ కుమార్, ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ కేశవ్ రావు, మధుసూదన్ రెడ్డి, డీ.ఈ ఎల్ల స్వామీ, ఏ.ఈ అఖిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలు ప్రకటించి టీచర్ల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి : ఏఐవైఎఫ్




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. ప్రభుత్వం డీఎస్సీ ఫలితాలను వెంటనే ప్రకటించి టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి కార్యాలయంలో మాట్లాడారు. జూన్ 12న పాఠశాలలు తెరిచారని, ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 11062 టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం జూలై 18 నుంచి ఆగస్టు ఐదు వరకు పరీక్షలు నిర్వహించారని ఫలితాలను మాత్రం ప్రకటించలేదన్నారు. సెప్టెంబర్ లో ఫలితాలు ప్రకటిస్తామని నోటిఫికేషన్లో పేర్కొన్నారని సెప్టెంబర్ నెల ముగియ వచ్చినా, ఫలితాలు విడుదల చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. నిరుద్యోగులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున డీఎస్సీని కొద్ది రోజులు వాయిదా వేయాలని అభ్యర్థులు వేడుకున్నా స్పందించని సర్కారు, ఇప్పుడు ఫలితాలను ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. ఫలితాలను ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగుల కలలు నెరవేర్చడంతో పాటు, పాఠశాలల్లో టీచర్లు లేక పిల్లలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలన్నారు. ప్రభుత్వం ఫలితాలను వెంటనే ప్రకటించకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జ్ జే రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు విష్ణు, చందు పాల్గొన్నారు.

# దొంగచాటు పెంపకం.. అక్రమ రవాణా

-మరిపెడ లో పల్టీ కొట్టిన వాహనం లో నిషేధిత క్యాట్ ఫిష్ .



అక్షర విజేత మరిపెడ:- కొరమీనుకు మీసాలుండవు. క్యాట్ ఫిష్కు పెద్ద మీసాలుంటాయి. ఇక రెండూ నల్లగా జిగురుగా ఉంటాయి. దీంతో వ్యాపారులు మీసాలు తీసేసి కొరమీను పేరుతో అమ్మేస్తారు. కొర్రమీనుకు, క్యాట్ ఫిష్కు తేడాలు తెలియనివారు దాన్నే కొరమీను అనుకుని కొనేస్తుంటారు. ఇదీ మార్కెట్లో నిత్యం జరిగే మోసం. అటు- రహస్య పెంపకాలు, ఇటు- మోసాల అమ్మకాలతో క్యాట్ ఫిష్ల దందా కొనసాగుతూనే ఉంది. ఎక్కువగా కొల్లేరు, గోదారి జిల్లాల్లో కొందరు అక్రమదారులు క్యాట్ఫిష్ను యదే శ్ఛగా పెంచుతున్నట్లు సమాచారం. అయితే ఇటీవల కాలంలో అక్కడ పోలీసులు, సంబంధిత శాఖల అధికారుల నిఘా ఎక్కువ కావడంతో రూటుమార్చిన అక్రమార్కులు ప్రకా శం జిల్లాకు మకాం మార్చారు. ప్రకాశం, గుంటూరు, బాపట్ల, నెల్లూరు తదితర జిల్లాల్లో క్వారీలు మైనింగ్, అటవీ ప్రాంతాలు ఉన్నందున చిన్న చిన్న చెరువులు, క్వారీ గోతులు, మురిగిపోయిన పచ్చబడిన తటాకాలను పెంపకానికి అనువుగా చేసుకుంటున్నారు. ఇక్కడి నుంచే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తూ హోటళ్ళు, రేస్టారెంట్లకు సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా తమిళనాడు, ఒరిస్సా, కర్నాటక, తెలంగాణా ఉత్తరాది రాష్ట్రాలకు చేరవేస్తున్నారు. అనేక సందర్భాల్లో పోలీసులు, అధికారులు అక్రమ రవాణా అవుతున్న క్యాట్ఫిష్ వాహనాలను పట్టుకున్నారు.

### డెడ్లీ ఫిష్పై నిషేధం..

డెడ్లీ ఫిష్గా పిలువబడే క్యాట్ ఫిష్ల పెంపకంపై నిషేధం ఉంది. అయినా పలు ప్రాంతాల్లో రహస్యంగా పెంచుతున్నారు. భారత్లో క్యాట్ ఫిష్ల పెంపకాలతో పాటు అమ్మడాన్ని కూడా నిషేధించారు. ఈమేరకు సుప్రీంకోర్టు కూడా నిషేధిం చాలని ఎప్పుడో ఆదేశించింది. ఈ ఫిష్ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో నిషేదిత జాబితా లో చేర్చింది. గతంలో చాటు-మాటు-గా జరిగే పెంపకాలు ఇప్పుడు కొందరు అక్రమా ర్కులు దర్జాగా చేపల చెరువుల పేరుతో వీటిని పెంచుతున్నారు. కుళ్ళిన మాంసమే ప్రధాన ఆహారంగా పెరిగే ఈ క్యాట్ ఫిష్ కేవలం ఆరునెలల్లోనే 20 కేజీల బరువు వరకు పెరుగుతుంది. ఈ చేపల పెంపకంతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా భూగర్భ జలాలు, వాతావరణం కలుషితమవుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# పిల్లల ఆరోగ్య సంరక్షణ పై అవగాహన.

-వైద్యాధికారి కిరిటి.



అక్షర విజేత/ మరికల్ ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య సంరక్షణకు తీసుకోవలసిన చర్యలపై స్థానిక మరికల్ యువకమండలి ఆధ్వర్యంలో వైద్యులు అంగన్వాడీ ఆశా కార్యకర్తలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కిరీటి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలు వయసుకు తగ్గ బరువు ఎత్తు లేకపోతే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. వీటిని నిరంతరాయంగా కొనసాగిస్తే పిల్లలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షులు పి.రవి కిరణ్, రాఘవేందర్, యువక మండల సభ్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## చోటు కుటుంబానికి మనోధైర్యం తెలిపి నేనున్నాను అని భరోసా కల్పించిన సంఘ సేవకులు!

-తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట. శివంపేట్ మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల కు చెందిన, చోటు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కావడంతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధులనుండి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజీ సర్పంచ్ బాలమణి నరేందర్ ,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నజిరుద్దీన్ , వార్డు సభ్యుడు శ్రీనివాస్ , కిషన్, పాపయ్య చారి ,యాదగిరి ,గౌస్ , జాంగిర్ , బురాన్ ,చంద్రయ్య, చాన్ , మణికుమార్, రాహుల్ , గణేష్ ,యోగి, కౌశిక్ ,అఫ్రాజ్, వరుణ్ , సంపత్ ,సందీప్ , మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల కుట్టుకూలీ భత్యం విడుదల జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కు ఇప్పటికే అందజేసిన ఒక జత ఏకరూప దుస్తుల కుట్టుకూలీ భత్యం రాష్ట్రం నుండి విడుదలైందని, వాటిని పాఠశాలలకు కూడా విడుదల చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 742 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 47,685 మంది విద్యార్థులకు ఒక జతకు 50/-ల చొప్పున 23,84,250/- రూపాయలు కుట్టుకూలీ భత్యం విడుదలైందని, వీటిని ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.వో. చైర్మన్ ఆధ్వర్యంలో, డబ్బులను చెక్కు ద్వారా డ్రా చేసి కుట్టించి ఇచ్చిన స్వయం సహాయక సంఘ సభ్యులకు అందజేయాలని మరియు ఆ అకౌంట్ వివరాలతో, అకౌంట్ జిరాక్స్ కాపీ జత చేసిన డిక్లరేషన్ కూడా మండల విద్యాధికారులకు అందజేయాలని ఆయన సూచించారు. అలాగే రెండవ జత దుస్తులను కూడా త్వరగా, దసరా సెలవుల లోపు కుట్టించి ఇచ్చేలా చూడాలని ఆయన ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

# కోతుల నివారణకు వాహనం సిద్ధం!

**-దాత కాంగ్రెస్ నాయకులు పులుమామిడి నవీన్ గుప్తా!!**




**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండలంలోని చాల గ్రామాలలో కోతులు పెద్దలపైన పిల్లలపైన దాడులు చేస్తూ చాలామందిని కరిచిన విషయం తెలిసినదే దీనితోపాటు మహిళలు గ్రామాల్లో తిరగడం చాలా ఇబ్బందిగా ఏర్పడుతున్న విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిసొంత డబ్బులతో కోతులను బంధించడానికి వాహనాన్ని సిద్ధం చేయుచున్నారు .దీనివలన కోతులు తగ్గడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

గ్రామంలో కోతులను బంధించే సమయంలో బంధించిన తర్వాత అటవీ ప్రాంతానికి తరలించే సమయంలో గ్రామ ప్రజలు యువకులు పూర్తి సహకారం అందిస్తే గాని కోతుల నివారణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్జీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**అక్షర విజేత వెంకటాపురం:** నూగూర్ వెంకటాపురం మండలం బోదాపురం గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంతి చంద్రరావు. సతీమణి కంతి రామక్క ఇటీవల కాలంలో కిడ్నీ ప్రాబ్లం సమస్య వలన ట్రీట్మెంట్ కి చాలా ఖర్చు అయిందని ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్ వెంటనే కుటుంబ సభ్యులకు ఆపరేషన్ కొరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు 25000 ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హుస్సేన్. రమేష్. రంగయ్య నాయుడు. పోలీన నవీన్ . పోడెం నవజీన్ బాబు. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలతో దేశాన్ని నియంతల పాలనలోకి తెచ్చేందుకు బీజేపీ కుట్ర

**-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పెన్ పహాడ్ మండలం దేశంలో ఓకే మతం, ఓకే భాషా, ఓకే పన్ను లాగానే ఓకే పార్టీ ఉండేలా జమిలీ ఎన్నికలను తెచ్చేందుకు మోది ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని లింగాల గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆ గ్రామ మహాసభ షేక్ ఉస్మాన్ అలీఖాన్ అధ్యక్షతన జరిగగా ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ దేశానికి కావాల్సింది జమిలీ ఎన్నికలు కావని, దేశానికి కావలిసింది, కూడు, గూడు విద్య వైద్యం, ఉపాధి అవకాశాలు, దేశ సమైక్యత, మతసామరస్యం ప్రజలు కోరుతున్నారని నెమ్మాది అన్నారు. ప్రజలు ఎవ్వరు కూడ ఎన్నికలు గురించి మాట్లాడడం లేదని దేశంలో జరుగుతున్న మత కలహాలు, కుల, మత ప్రాంతీయ విభేదాలు గురించి, పెరిగిన నిరుద్యోగం, పెరిగిన ధరలు గురించి ఆలోచన చేస్తున్నారని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గుర్తించకుండా సెంటు మెంట్ భావాలను రెచ్చగొట్టుతుందని నెమ్మాది తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీలను వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా, రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం బిజెపి జమిలి ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదన్నారు. శ్రీలంకలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించి నా కమ్యూనిస్టు పార్టీని అధికారంలోకి ప్రజలు తీసుకొచ్చారని అన్నారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిగా రెండవసారి రణపంగ బుచ్చిరాములు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యక్రమంలో మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, గ్రామ కమిటీ సభ్యులు బట్టిపల్లి ముత్తయ్య, లోడంగి మధు, రణపంగ అనిల్, ఎడవెల్లి సైదులు, నగేష్, నరసయ్య, నాగయ్య, సైదులు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న జరిగే తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సును జయప్రదం చేయండి

**-తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో టిఎల్ఎఫ్ పాత్ర కీలకం**

**-టిఎల్ఎఫ్ రాష్ట్ర ఛైర్మన్ ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి**

**-శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో కరపత్రం ఆవిష్కరణ**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** మిషన్ ఎడ్యుకేషన్ తెలంగాణ పేరుతో ఈనెల 29న నల్లగొండలోని ప్రభుత్వ లెక్చరర్ భవన్ నందు జరిగే తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ&పిజీ కళాశాలలో బుధవారం కరపత్రం ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన ఉద్యమ సంస్థ తెలంగాణ లెక్చరర్ ఫోరమని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో

కీలక భూమిక పోషించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం లోని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగంలో కొత్త హంగులతో దేశంలోని అత్యుత్తమ విద్యావస్థగా విరాజిల్లాలని టిఎల్ఎఫ్ ఆశించింది కానీ బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యంగా మారి విద్యార్థి, యువతకు ఉపాధి పరంగా కలలను చిత్రం చేసిందని ఆక్షేపించారు. గత మూడేళ్ల నుంచి జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇతర కళాశాలకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక కళాశాలల యాజమాన్యాలు,కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లుగా టిఎల్ ఎఫ్ దృష్టికి వచ్చిందని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేటు కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు 12 నెలల వేతనం, ఆరోగ్య భద్రత కార్డు, కల్పించేలా జీవో ద్వారా అమలు చేసేందుకు టిఎల్ఎఫ్ అండగా ఉంటుందని తెలిపారు. అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలపై టిఎల్ఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెసర జనార్దన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంజికుంట్ల గోపీనాథ్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఎల్, నాగేశ్వరరావు,బెంజారపు రమేష్ గౌడ్,బయ్య దేవేందర్ యాదవ్,ముజీబ్, కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్, అధ్యాపకులు ఉయ్యాల నర్సయ్య, జె, వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, మల్సూర్,ఆవుల అంజయ్య, వెంకట్, మల్లారెడ్డి, లింగయ్య, రవళి, సంతోషి, డార్కస్, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల రేషనలైజేషన్ జీవోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలి

**- ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక టీచర్ ను నియమించాలి**

**-ఎస్జిటి టీచర్లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి**




**అక్షర విజేత కొండపాక** బుధవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై చర్చించడ%శీ% జరిగింది,,

ఈ సమావేశ%శీ% లో టిపిటిఎఫ్ గజ్వేల్ మండలం అధ్యక్షులు తాళ్ల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వము ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటు కు సంబంధించి రేషనలైజేషన్ జీవో 25 ను విడుదల చేసింది.ఈ జీవో పూర్తిగా అశాస్త్రీయమైనదని,60 మంది విద్యార్థులకు ఇద్దరు, 90మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉండాలనేది ఈ జీవో సారాంశం.ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి ప్రైవేటు పరం చేయడంలో కుట్రలో భాగంగానే విడుదల చేశారని అన్నారు . ఐదు తరగతులు ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాలలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎట్లా అందుతుందో ప్రభుత్వము ఆలోచించాలని కోరారు . ప్రభుత్వం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని పోస్టును మంజూరు చేసి, ప్రతి తరగతికి ఒక టీచర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు . ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. 317 జీవో బాధితులకు వెంటనే న్యాయంచేయాలన్నారు. భార్య, భర్తల బదిలీ లు చేపట్టాలి అని పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల వివిధ రకాల ఆర్థిక బిల్లులను మరియు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శి గోక విద్యాసాగర్ మాట్లాడుతూ పిఆర్సి నివేదికలను వెంటనే తెప్పించుకొనిఅమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఆర్టీ ద్వారా కొత్త టీచర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో టి పి టి ఫ్ సీనియర్ నాయకులు బి.రాజులు, పంబాల ఎల్లయ్య,పాపగారి పాపిరెడ్డి, జిల్లెల్ల శ్రీనివాస్ యాదవ్, పురాణం శ్రీనివాస్,దమ్మని మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్,మంద శ్రీనివాస్, వేణు, వి. శ్రీనివాస్, మోహన్ రావు, పెంటయ్య, రామ్ రెడ్డి, రమేష్, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రంలో మూడు నాలుగు పంటలు చేయడం రైతుకు లాభం

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**అక్షర విజేత షాబాద్:** షాబాద్ మండలం పోతుగల్ రెవెన్యూ శ్రీ క్రిష్ణ దేవాలయం సమీపంలో తాళ్ల శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఉద్యాన శాఖ(హార్టికల్చర్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య

ఫామ్ ఆయిల్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ హార్టికల్చర్, పామాయిల్ తోటలు,తోట పంటలు, సాధారణంగా పండ్లు, కూరగాయలు మరియు అలంకారమైన మొక్కలతో వ్యవహరించే మొక్కల వ్యవసాయ శాఖ రైతులు ఆర్థికంగా నిలబడాలంటే ఒకే వ్యవసాయ క్షేత్రంలో మూడు, నాలుగు రకాల పంటలను సాగు చేయాలని సూచించారు,తద్వారా ఒక పంట ద్వారా నష్టం వాటిల్లినా, ఇతర పంటల ద్వారా ఆర్థిక భరోసా వస్తుందన్నారు,ఈ పదం లాటిన్ హెూర్టస్ , "గార్డెన్" మరియు కోలేర్ , "సాగు చేయడానికి" నుండి ఉద్భవించింది .ఇది అన్ని రకాల తోట నిర్వహణను కవర్ చేస్తుంది, కానీ సాధారణ ఉపయోగంలో ఇది ఇంటెన్సివ్ వాణిజ్య ఉత్పత్తిని సూచిస్తుంది, అయితే అన్ని రకాల సాగు సహజంగా దగ్గరి సంబంధాలను కలిగి ఉంటుంది. కాబట్టి రైతులందరూ ఇలాంటి అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, ఎంపీడీవో అపర్ణ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ కుమ్మరి చెన్నయ్య శ్రీనివాస్ గౌడ్ అశోక్ దండు రాహుల్ జనార్ధన్ రెడ్డి రవీందర్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించాలి



**-సర్వే నంబర్ 159/ఆ లోని 2 ఎకరాల 3 గుంటలు**

**- మోమిన్ పేట్ మండలం దుర్గంచెరువు గ్రామ పరిధిలోనిది**

**-బాధితురాలు వొంగేటి రాంరెడ్డి భార్య అనంతమ్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** : సర్వే నంబర్ 159/ఆ లో 4 ఎకరాల 5 గుంటల భూమి ఉమ్మడి ఆస్థి మా మామ వొంగేటి కమాల్ రెడ్డి పేరుపై పట్టా గతంలో ఉండేదని బాధితురాలు వొంగేటి అనంతమ్మ అన్నారు. బుధవారం వొంగేటి అనంతమ్మ మీడియాతో మాట్లాడుతూ సర్వే నంబర్ 159/ఆ లో గల 4.05 ఎకరాలలోని ఉమ్మడి భూమి ఆస్థిలో గల 2 ఎకరాల 3 గుంటల భూమిని మా బావ వీరారెడ్డికి పాలు కింద వచ్చిందని ఆమె తెలిపారు. అవసరాల నిమిత్తం వీరారెడ్డి తన వాటాకు వచ్చిన భూమిని అమ్మజూపితే...కొనుగోలుదారుడు మీ తమ్ముడు అయిన రాంరెడ్డి భూమి పక్కన నా భూమి ఉండడంతో మీ తమ్ముని భూమిని ఇస్తే కొంటానని కొనుగోలుదారుడు షరతు విధించడంతో నా భర్త రాంరెడ్డికి తన వాటాగా వచ్చిన భూమిని మా బావ వీరారెడ్డి అమ్ముకున్నాడని ఆమె తెలిపారు. మా బావ వీరారెడ్డి నా భర్త పేరు మీద ఉన్న భూమిని కొనుగోలుదారునికి అమ్మాడన్నారు. మా బావ వీరారెడ్డి పేరు మీద ఉన్న భూమిని నా భర్త అయిన రాంరెడ్డి పేరు మీద పట్టా చేశాడని వొంగేటి అనంతమ్మ తెలిపారు. తదనంతరం ధరణి పోర్టల్ రావడంతో ఆన్లైన్లో అట్టి భూమి నా భర్త రాంరెడ్డి పేరుమీద రాకుండా, మా బావ వీరారెడ్డి పేరుపై వచ్చిందని ఆమె చెప్పారు. నా భర్త రాంరెడ్డికి రావలసిన భూమి 2.02 ఎకరాల భూమిని

వీరారెడ్డికి తన వాటాగా వచ్చిన భూమి 2.03 ఎకరాల భూమిని తన తండ్రి జీవించినప్పుడే అమ్ముకున్నాడని వొంగేటి అనంతమ్మ ఆరోపించారు. ధరణి పోర్టల్ లో మా బావ వీరారెడ్డి పేరు మీద ఆన్లైన్ లో రావడంతో అట్టి భూమిని వొంగేటి విశాలాక్షి పేరు మీద మార్చుకుని ఇతరులకు అమ్ముకున్నదని వొంగేటి అనంతమ్మ అన్నారు. రెవెన్యూ అధికారులు, జిల్లా సంబంధిత అధికారులు స్పందించి నా వాటాకు రావల్సిన 2 ఎకరాల 2 గుంటల భూమిని మా గ్రామంలో విచారణ జరిపి నాకు ఇప్పించాలని ఆమె వేడుకున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 30 మందికి రూ.35,000/-వేల రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 30, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 30 మందికి ? 35,000/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిమర్జనం!!



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన వినాయకుని కి ప్రత్యేక పూజలు చేసి,ఆట పాటలతో, బ్యాండ్ మేళాలతో, చిన్నారుల నృత్యలతో అంగరంగ, వైబావంగా వినాయక నిమర్జన ఊరేగింపు కార్యక్రమన్ని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.వినాయక నిమర్జన కార్యక్రమన్నికి సహాయ, సహకారాలు అందించిన కల్లూరి బ్రదర్స్ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంత రావు, మరియు కల్లూరి హరికృష్ణ లకు మున్నూరు కాపు సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వినాయక నిమర్జన ఊరేగింపు కార్యక్రమన్ని విజయవంతం చేసిన మున్నూరు కాపు కుటుంబ సభ్యులకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మున్నూరు కాపు సంఘం.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి పార్టీ

**- కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయించాలి**

**- ఇనుగాల పెద్దిరెడ్డి మాజీ మంత్రివర్యులు**



**అక్షర విజేత, మానకొండూరు:** మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో..08వ పోలింగ్ బూత్ లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు, మాజీ మంత్రివర్యులు ఈనుగాల పెద్దిరెడ్డి హాజరై మాట్లాడుతూ కార్యకర్తలందరూ ప్రతి ఇంటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వాలను చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని అత్యధిక సభ్యత్వాలు బిజెపి పార్టీకే ఉన్నాయని గుర్తు చేశారు. మానకొండూరులో బిజెపి సభ్యత్వం తీసుకోవడానికి ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ మండల కన్వీనర్ ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, మండల ప్రధాన కార్యదర్శి కంది రాజిరెడ్డి, ఎదులాపురం అశ్వన్ తేజ, మండల కార్యదర్శి నందగిరి బలరాం, చొప్పరి అశోక్, కోశాధికారి మీసా రమణయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, కిసాన్ మోర్చా ఈస్ట్ జోన్ అధ్యక్షులు మాచర్ల కోటేశ్వర్, సీనియర్ నాయకులు బోళ్ళ రఘు, 8వ భూత్ అధ్యక్షులు బండి మహేష్, 09వ బూత్ అధ్యక్షులు వైద వైదిక రావు, వెంకటి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీ యూనివర్సిటీ లో ఎన్ఎస్ యుఐ ఎన్నికల ప్రచారం

**-సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్**

**అక్షరవిజేత, దేవరకొండ** దేశంలో ప్రతిష్టాత్మకంగా పేరుగాంచిన డిల్లీ యూనివర్సిటీలో ఈనెల 28 వ తేదీన జరగబోయే విద్యార్థి ఎన్నికలలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు డిల్లీ పరిధిలోని పలు కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ చురుకుగా పాల్గొంటూ దేశంలో కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని వ్యాప్తి చేయవలసిన అవసరాన్ని విద్యార్థులకు వివరిస్తూ కేంద్ర సర్కారు పాలనలో నిర్వీర్యమవుతున్న విద్యావ్యవస్థ తీరును బలంగా చాటిచెబుతూ విద్యార్థుల మద్దతు కూడగడుతున్నారు అదేవిధంగా అనతి కాలంలోనే దేశంలో జరగబోయే విద్యార్థి ఎన్నికలలో ఎన్ ఎస్ యు ఐ నాయకులను గెలిపించవలదిన ఆవశ్యకతను కూడా వివరిస్తున్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ భావజాల వ్యాప్తికి శ్రీకాంత్ చేస్తున్న కృషికి రాష్ట్ర అధినాయకత్వం, దేవరకొండ నియోజకర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు



# భారతీయ జనతా పార్టీ సిద్దాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ108వ జయంతి వేడుకలు



**అక్షర విజేత, తాండూరు** తాండూర్ పట్టణ అధ్యక్షులు నగరం మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం తాండూరు పట్టణ బిజెపి పార్టీ కార్యాలయంలో

జన సంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలను పురస్కరించుకొని. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నాగారం నర్సింలు, సీనీయర్ నాయకులు గాజుల శాంతుకుమార్ తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ మరణ అనంతరం జన సంఘ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి భారతీయ జన సంఘంను ముందుకు నడిపించారు ఏకాత్మ వాదం సిద్ధాంతాన్ని రూపొందించి జన సంఘంకు ఒక గొప్ప సిద్ధకర్త అయ్యారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, జిల్లా ఓబీసీ మోర్చ్ అధ్యక్షులు బొప్పి శ్రీహరి, పట్టణ ఉపాధ్యక్షులు మంతటి రాజు, దోమ కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, జిల్లా ఎస్సీ మోర్చ్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షాబుద్దీన్, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువరైతు ఆత్మహత్య.

**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శభాష్ పల్లి లో విషాదం చోటుచేసుకుంది శభాష్ పల్లి గ్రామానికి చెందిన పడిగే బాబు అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో యువరైతు గ్రామ శివారులోని చెక్ డ్యామ్ లో పడి ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# నిరుపేద విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ



**అక్షర విజేత సిద్దిపేట** బుధవారం రోజు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తడకపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేదలైన విద్యార్థులకు 120 అన్న ప్లేటు స్పాన్సర్ లగిసెట్టి నరసింహులు సహకారంతో పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాయ కనకయ్య మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని ప్రతి స్టూడెంట్ అన్నం తినే సమయంలో ఈ ప్లేటు లైన్స్ క్లబ్ పేరు గుర్తిస్తారు. అని అన్నారు లైన్స్ క్లబ్ సేవలు ఎనలేనివని అభినందించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి డాక్టర్ సుగుణ సతీష్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ నిరంతరం సేవలు చేస్తుందని ఇందులో భాగంగా లైన్ లగిశెట్టి నరసింహులు గత 8 సంవత్సరాల నుంచి కనివిని ఎరుగని రీతిలో సేవలందిస్తున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాయ కనకయ్య ఉపాధ్యాయులు జోగి వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయునులు మాధవి సువర్ణ లతా వెంకటలక్ష్మి రమణారెడ్డి శ్రీనివాస్ నరేష్ ప్రభాకర్ రెడ్డి ఐలయ్య సి ఎ మల్లికార్జున్ లైన్స్ క్లబ్ డైరెక్టర్ జోగి జోగేందర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ సతీష్ జోక్ బిక్షపతి రిటైర్డ్ ఎమ్మార్వో మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన మున్సిపల్ సిబ్బంది



అక్షర విజేత సిద్దిపేట గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో తప్పిపోయి ఉన్నటువంటి బాలిక ను చేరదీసి ఆకలి గా ఉంది అంటే బిస్కెట్లు మరియు వాటర్ ను అందజేసి పేరెంట్స్ ని గురించి వెతికి ఫాదర్ ని పిలిపించి అప్పగించి గొప్ప మనసు ను చాటుకున్న మున్సిపల్ సానిటరీ జవాన్స్ భానుశివ మల్లేశం

## ఏడుగురు ట్రైనీ ఎస్ఐ.లు..విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి. ఎస్పీ



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి జిల్లాకు కేటాయించిన ఎస్ఐ లు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లాకు కేటాయించబడిన ట్రైనీ ఎస్.ఐ.లకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణకు మారుపేరు పోలీసు డిపార్ట్మెంట్, అలాంటి శాఖలో నియమితులైన మీరందరూ క్రమశిక్షణతో మెలగాలని, విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తూ, అన్నిరకాల డ్యూటీలను తెలుసుకోవాలని అన్నారు. డ్యూటీల గురించి మనకు తెలిసినప్పుడే, సిబ్బందితో డ్యూటీ చేయించగలమని, ప్రతి డ్యూటీ గురించి తెలుసుకోవాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండి, ప్రజల ధన, మాన ప్రాణ రక్షణతో పాటు శాంతి భద్రతల రక్షణలో ముందుండాలని సూచించారు.

## అభివృద్ధి వైపే ఎన్డీఏ ప్రభుత్వం

-ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు



గోపాలపురం మండలం అక్షర విజేత, అభివృద్ధి వైపే ఎన్ డి ఏ ప్రభుత్వం అన్నా గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాడు వెంకటరాజు అన్నారు. గ్రామీణ పల్లె ప్రాంతాల్లో పరిశుద్యం పాటిస్తే గ్రామాల్లో ఆరోగ్యం వెలువరిస్తుందని మద్దిపాటి వెంకటరాజు అన్నారు బుధవారం మండలంలో జగన్నాధపురం సంజీవపురం గుడ్డిగూడెం కొవ్వూరుపాడు కరకపాడు రాజీవ్ పాలెం దొండపూడి గ్రామం లో మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవసాయ వ్యవస్థ పాలకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అభివృద్ధి సంక్షేమ పథకాలకు, ఎం జి ఎన్ ఆర్ ఈజిఎస్ నిధులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. జగన్నాధపురం లో సోనేటి ఆధ్వర్యంలో ఎరువుల కూడా ఎమ్మెల్యే మద్దిపాటి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పలు సిసి రోడ్లు, డ్రైనేజీలు కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపేట్ వెంకటరాజు మాట్లాడుతూ 100 రోజుల పాలనలో సంక్షోభంలో సంక్షేమ అభివృద్ధి ద్వేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిసి రోడ్లు డ్రైనేజీలకు ఎం జి ఎస్ ఆర్ ఈ జి ఎస్. డ్రైనేజీలకు మండలంలో రెండు కోట్లు ఏడు లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. సిసి రోడ్డు ఇతర అభివృద్ధి పనులకు సుమారు 3.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రధాన సమస్యలను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకుల ఐక్యతతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ అధికారిగా చేపట్టిన 100 రోజుల పాలనలో గత ప్రభుత్వం నిరుయోగం చేసిన పంచాయతీలకు పూర్వం వైభోగం వచ్చేలా కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామంలో జరిగిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పరిశుద్ధం కార్మికులతో కలిసి గ్రామంలో శుభ్రం చేసినా మొక్కలు నాటారు. హుక్కుంపేట సగ్గొండ గ్రామపంచాయతీలో ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమా కరపత్రాలను ఇంటింటికి అతికించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రంగల సత్యనారాయణ, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎడ్లమూడి రమేష్, నందమూరి సత్యనారాయణ, గడ భాస్కరరావు, ఆలపాటి రాజయోగం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో డ్యూటీ మీట్



అక్షర విజేత సిద్దిపేట తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది, దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పోలీస్ డ్యూటీ మీట్ ఏఆర్ అడిషనల్ డీసీపీ రాంచంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం రోజు నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుంది.బుధవారం రోజు అధికారులకు మరియు సిబ్బంది కి . సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్. లో ఫొరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రెట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్

యాంటి సబొటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ,డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 4 తారీకు రోజు రాజన్న సిరిసిల్ల జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక కావడం జరుగుతుందని ఆరోజు ఎంపిక బడిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు.

ఈ పోలీసు డ్యూటీ మీట్ వలన చట్ట అమలు, అంతర్గత భద్రత నైపుణ్యంను పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం మరియు దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బంది ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు ఉపయోగపడుతుంది అన్నారు. పరిశోధన, పోలీస్ ఫోటోగ్రఫీ, కంప్యూటర్ అవేర్నెస్, స్పెషల్ కెనైన్ యూనిట్ పోటీలు, విధ్వంస నిరోధక తనిఖీలు మరియు పోలీస్ వీడియోగ్రఫీకి శాస్త్రీయ సహాయాలు, పోలీసు డ్యూటీ మీట్ చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి వారి సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చు కోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అన్నారు.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు సిబ్బంది జోన్ స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి సిద్దిపేట కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ రాంచంద్రరావు రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఆర్ఎస్ఐలు రోహిత్, వెంకట్ రమణ, రంజిత్, అంజయ్య, మరియు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీమ్ , డాగ్స్ స్క్వాడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జాలే నరసింహారెడ్డి ఆధ్వర్యంలో

## కాంగ్రెస్ పార్టీలో 20 కుటుంబాలు చేరిక



అక్షరవిజేత, దేవరకొండ చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామ పంచాయతీలో పలు పార్టీలకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ ఎంపీ ఎన్నికల్లో ఏ విధంగా మన అభ్యర్థులను నేనావత్ బాలునాయక్ కుందూరు రఘువీర్ రెడ్డి ను భారీ మెజారిటీతో గెలిపించారు రాబోయే పంచాయతీ మండల పరిషత్ ఎన్నికల్లో మన అభ్యర్థులను అదేవిధంగా గెలిపించాలని కోరారు పార్టీలో చేరినవారు అప్పల వెంకటేష్ పంబల సత్యనారి గుండె అంకులయ్య నల్లబోతు ముత్తయ్య అంజి బోడయ్య నలగంటి చిన వెంకటయ్య దూళ్ల పెద బాలయ్య మైనం వెంకటయ్య గుండె శివ తదితరులు చేరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య కాంగ్రెస్ నాయకులు బందేల తిరుపతయ్య కాకునూరి అంకులు బాలగోని నిరంజన్ సుగూరి రవి సుగూరి వెంకటయ్య బోయపల్లి వెంకటయ్య నగేష్ తదితరులు పాల్గొన్నారు

## స్పీకర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే నీ నాలుక కోస్తా

-స్పీకర్ జీవితం తెల్ల కాగితం లాంటిది

-మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు రాజకీయ అనుభవం లేదు

-మున్సిపల్ ఫ్లోర్ లీడర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే ను రోడ్లపై తిరగనివ్వమని, వికారాబాద్ కే రానివ్వమని ఆయన హెచ్చరించారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రజాభవన్ లో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాసారం సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ ను అసభ్య పదజాలంతో తూలనాడడం సహేతుకం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యున్నత పదవి గవర్నర్ తరువాత స్థానం స్పీకర్ దేనని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తప్పులు ఏమైనా ఉంటే వాటిని చబితే మేము సరిదిద్దుకుంటామన్నారు. పెద్దదూర కెసిఆర్ చిన్నదొర మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అని ఆయన దెప్పిపరిచారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి ఆయన మాట్లాడుతున్నాడని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం సేట్, జిల్లా కిసాన్ చల్ అధ్యక్షుడు జగ్గరి రత్నారెడ్డి, శివారెడ్డి పెట్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు అనంతరెడ్డి ,కలో?డ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు బిల్ల పాటి రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు జైదుపల్లి మురళి, చందర్ నాయక్, హెరే కార్ సురేష్, డిసిసి జనరల్ సెక్రెటరీ మొరంగపల్లి ఇ. వెంకటయ్య, పి.మల్లేశం,చాపల శ్రీనివాస్ ముదిరాజ్, పులుమద్ది శివయ్య ముదిరాజ్, గుడు పల్లి బందయ్య, పి మల్లేశం, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం హెతిబా : ఐసిడిఎస్ సిడిపివో హెతిబా



అక్షరవిజేత,షాబాద్ : గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపివో హెతిబా అన్నారు. బుధవారం షాబాద్లోని ఎంపిడివో కార్యాలంలోని సమావేశ మందిరంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భిణలు, బాలింతలు తప్పనిసరిగా ఇద్దరికి సరిపడ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, పాలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, సృజన, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి

**– అమ్ముల బాల నర్సయ్య**



అక్షర విజేత కొండపాక ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ములు బాల నర్సయ్య కోరారు. బుధవారం రోజున సిపిఎం కొండపాక మండల కమిటీ సమావేశం వెలకట్ట ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బాలనర్సయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారంటీలతోపాటు అనేక సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.రైతుల రుణమాఫీ విషయంలో పూర్తి చేయలేక పోయిందని మండిపడ్డారు.అసంఘటిత రంగ కార్మికుల విషయంలో కూడా ప్రభుత్వము నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. డిసెంబర్ నెలలో జరిగే మహాసభలలో ప్రభుత్వ విధానాల పైన చర్చించి భవిష్యత్ కర్తవ్యాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మూడోజు కనకాచారి,తాటోజు రవీంద్ర చారి,కొమురవెల్లి కనకయ్య,పి.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# చిరుతపులి చర్మ స్వాధీనం



అక్షర విజేత వాజేడు ఛత్తీస్ ఘడ్ రాష్టం నుండి బీజపూర్ జిల్లా బపాలపట్నం తహసిల్ ఊళ్ళరా గ్రామానికి చెందిన నేతకానీ కులస్తుడు జాడి మహేందర్ (40)అను వ్యక్తి చిరుతపులి చర్మంని తెస్తూన్నాడనే సమాచారం మేరకు ఎఎస్పి ఏటూరునాగారం శివం ఉపాధ్యాయ, సిఐ వెంకటాపురం బండారి కుమార్, ఎస్ఐ పేరూరు జి కృష్ణప్రసాద్,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రమౌళి వారి సిబ్బందితో చంద్రుపట్ల గ్రామం వద్ద జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో జాడి మహేందర్ ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం వైపు నుండి వస్తుండగా అనుమానం వచ్చి అతనిని అపుచేయగా అతని వద్ద బ్రౌన్ కలర్ సంచి ఉండగా విప్పి చూడగా చిరుతపులి చర్మం ఉండగా ఫ్ ర్ ఓ చంద్రమౌళి పరిశీలించగా చిరుతపులి చర్మంగా గుర్తించి వెంటనే ఇద్దరి పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించినారు.అతని వద్ద ఫోన్,రిజిస్ట్రేషన్ లేని బైక్ నూ స్వాధీనం చేసుకొని అతనిని అడగగా తెలంగాణ రాష్ట్రంలో అమ్ముటకు తెస్తున్నానని నేరం ఒప్పుకున్నాడు. తదుపరి విచారణ కొరకు అతడిని పారెస్ట్ వారికి అప్పగించినట్లు ఎఎస్పి ఏటూరునాగారం శివం ఉపాధ్యాయ పత్రిక ప్రకటనలో తెలిపారు.

# పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ

**– జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి :

మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్పటల్ లోని మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వరల్డ్, క్యాన్సర్ బ్లాక్, డిఈఐసి, డిస్టిక్ ఎర్లీఇంటర్ వెన్షన్ సెంటర్, శిశు సంజీవని ప్రత్యేక నవజాతి, శిశు చికిత్స వార్డ్, ఐసీయూ లలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతూ అందుతున్న సేవల గురించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.వర్షాకాలం సీజన్లో, సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున జిల్లా ఆసుపత్రికి ప్రజలు అధికంగా రావచ్చని అందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.వైద్య పరీక్షలు వెంటనే నిర్వహించి, మందుల పంపిణీ చేయాలని, హాస్పిటల్ కి వచ్చే వారికి మర్యాదపూర్వకంగా వైద్య సేవలు అందించాలన్నారు.మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, ఇన్, అవుట్, పేషెంట్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

# రిసెప్షన్ వర్టికల్లో ఉత్తమ సేవలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ,రివార్డు, ప్రశంసా పత్రం



అక్షర విజేత సిద్దిపేట రిసెప్షన్ వర్టికల్లో ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు మరియు రివార్డు, ప్రశంసా పత్రం అందజేసిన రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్, ఐపీఎస్ బెస్ట్ సిటిజన్ సర్వీస్ పౌర సేవలు అందించడంలో రాష్ట్రస్థాయిలో పదవ స్థానములో నిలిచిన మద్దూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ జగదీశ్వర్, ను బుధవారం రోజు డీజీపీ కార్యాలయంలో అభినందించి ప్రశంసా పత్రం అందజేసిన రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్ ఐపీఎస్.రిసెప్షన్ వర్టికల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవలు అందించి ఐదవ స్థానం పొందిన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ వర్టికల్ మహిళా కానిస్టేబుల్ కవితను డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్, ఐపిఎస్ సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ ఇరువురు సిబ్బందిని అభినందించి రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు, 10వ ర్యాంకు, సాధించినందుకు గర్వంగా ఉందని కొనియాడారు. మరియు విధినిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి ఏదో ఒక రోజు తప్పకుండా గుర్తింపు వస్తుందని తెలిపారు సీసీటీఎన్ఎస్ డాటాను ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలని ఆ డాటా ద్వారానే జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది రాష్ట్రస్థాయిలో రివార్డులు అవార్డులు పొందే విధంగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.


# నేడు మరికల్ కు పేట ఎమ్మెల్యే రాక



అక్షర విజేత/ మరికల్ నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి పేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరవుతున్నారని మరికల్ మండల ఎంపీడీవో కొండన్న తెలిపారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపీడీవో కొండన్న మాట్లాడుతూ మండలం లోని అన్ని శాఖల అధికారులు అభివృద్ధి నివేదికతో ఈనెల 26 న గురువారం మరికల్ మండల కేంద్రంలోని సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో ఈ సమావేశంలో మధ్యాహ్నం 2 గంటలకు మరికల్ మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారుల సమావేశానికి హాజరు కావాలని వివరించారు. అదేవిధంగా ధన్వాడ మండల మండలంలోని అన్ని శాఖల అధికారులు అభివృద్ధి నివేదికను తీసుకొని రావాలని ధన్వాడ మండల ఎంపీడీవో సాయి ప్రకాష్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

## గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో

# స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం




అక్షర విజేత సిద్దిపేట స్వచ్ఛతాహి సేవలో భాగంగా గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులచే స్వచ్ఛత హీ సేవ అను ఆకారంలో ఎస్ హెచ్ ఎస్ కూర్చోబెట్టి ప్రతిజ్ఞ చేయించి వారికి తడి పొడి చెత్తల గురించి అవగాహన కూడా కలిగించడం జరిగినది

# డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ దేవయ్య



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: నేరాల నియంత్రణ, కేసుల నమోదు, ఛేదన, తక్షణ విచారణ, పరిశోధన, శిక్షలు పడేలా చూడడం, చట్టాల అమలు, తదితర అంశాలలో పనితీరును బట్టి పోలీస్ శాఖ ఏటా ఉత్తమ పోలీసు స్టేషన్లను ఎంపిక చేస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాదికి గాను బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రాష్ట్రస్థాయిలో 3వ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపిక అయింది. దీంతో వన్ టౌన్ సీఐగా విధులు నిర్వహిస్తున్న సీఐ దేవయ్య బుధవారం రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

# నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారెడ్డి కి ఘన సన్మానం



అక్షర విజేత/ మరికల్ నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన పూసల్పాడు గ్రామానికి చెందిన రాజారెడ్డికి బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లగుంది వీరన్న ,సూర్య మోహన్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు గొల్ల కృష్ణయ్య ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తకే గుర్తింపు తప్పనిసరిగా లభిస్తుందని వారు వివరించారు. ఈ విధంగా పూసలపాడు గ్రామ మాజీ సర్పంచ్ యాదమ్మకు శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ కుమార్ ,జయసింహారెడ్డి, సంజీవరెడ్డి ,రామకృష్ణారెడ్డి ఆంజనేయులు ,అంజిల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి ,గాజుల మహమ్మద్, నాగరాజు ,మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్, బొంత మొగులయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**-మూసీ పరివాహక అభివృద్ధి,ఆక్రమ నిర్మాణాల తొలగింపు పై సమీక్ష సమావేశం.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినందున మూసీ పరివాహక ప్రాంతంలోని అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కేటాయించేందుకు వివరాలు సేకరించాలని మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే వారికి భరోసా కల్పించేందుకు అధికారులు వారికి నచ్చ చెప్పాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం రాజేంద్రనగర్ మండల రెవెన్యూ కార్యాలయం లో మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధి, ఆక్రమ నిర్మాణాల తొలగింపు పై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని గండిపేట్, రాజేందర్ నగర్ మండలాల్లోని మూసీ పరివాహక ప్రాంతాలలో 332 ఆక్రమ నిర్మాణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.గండిపేట్ మండలంలో 32 నిర్మాణాలు రాజేంద్రనగర్ మండలంలో 300 మూసీ నది పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామని మొత్తం 332 నిర్మాణాలను తొలగించవలసి ఉన్నాయని, వారికి మరొకచోట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. మొదటగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి,మూసీ పరివాహక ప్రాంతంలో ఆక్రమ నిర్మాణాల్లో ఉంటున్న వారికి ఎప్పటికైనా ఈ ఆక్రమ నిర్మాణాలు ఉండవని వారికి శాశ్వత నిర్మాణాలు గల ఇళ్ళు డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వనున్నట్లు అధికారులు నచ్చే చెప్పాలని సూచించారు.ఈ టీములలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, సర్వే డిపార్ట్మెంట్ ఇతర సిబ్బంది 8 నుండి 10 మంది టీములుగా వెళ్లి ఇంటి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు, ఇంటికి సంబంధించి పేపర్లు, కరెంట్ బిల్స్,అనుమతులు తదితర డాటాను సేకరించాలని సూచించారు.ఇప్పుడు ఉంటున్న ఇళ్ళు వరదల ముప్పు ఉంటుందని, ఎప్పటికైనా నివాసాలకు అనువుగా ఉండదని వారికి తెలియజేయాలని అన్నారు. వీరికి ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ డ్రా ను వారి చేతనే తీయించడం జరుగుతుందని, ఖాళీ చేయించు సమయంలో రవాణా ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందని విషయం వారికి తెలియ జేయాలని కలెక్టర్ వివరించారు. బృందాలు తమ పరిధిలో కేటాయించిన ఆక్రమణదారులను పిలిచి వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని నచ్చ చెప్పాలని అన్నారు. మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసాలు కమర్షియల్ ఆక్రమణలు ఏ మేరకు ఉన్నాయో వివరాలు సేకరించాలని అన్నారు. పోలీస్ శాఖ నుండి సరైన సహకారం కల్పించాలని పోలీస్ వారికి కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మూసీ రివర్ డెవలప్మెంట్ అథారిటీ జాయింట్ ఎండి గౌతమి, రాజేంద్రనగర్ ఆర్డిఓ, డిసిపి శ్రీనివాస్,రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్,మూసీ రివర్ డెవలపర్ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, రాజేంద్రనగర్ మున్సిపల్ కమిషనర్ రవికుమార్,నార్సింగ్ మున్సిపల్ అధికారులు,రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు,నాలుగు బృందాల డిప్యూటీ తహసీల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల ఏరియా ఆసుపత్రి లో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. రోగులకు ముందుగా పండ్లు బ్రెడ్ పంపిణీచేసి తమ ఉదారతను చాటుకున్నారు. కేక్ కట్ చేసి గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్ పి. అనూజ్ కుమార్ ,సీనియర్ ఫార్మసిస్ట్ సి. ఉదయ్ ప్రసాద్ మరియు చిరంజీవి, అనురాధ , శైలజ ఫార్మసిస్టు లను ఆర్ఎంవో డాక్టర్ వినోద్ కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టు కీలక వ్యక్తులు మరియు వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని మందుల తయారీ నుండి వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట వ్యాధిగ్రస్తులకు మంచి మందులు వినియోగం పట్ల తగు సూచనలు సలహాలు ఇవ్వడం వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడం లో ఫార్మసిస్ట పాత్ర వెలకట్టలేనిది అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య సుధా గైనకాలజిస్ట్,, డాక్టర్ రమేష్, డాక్టర్ రవి కాంత్, డాక్టర్ శ్రీనివాస్ , మరియు డాక్టర్ గంగాధర్ ఏరియా ఆసుపత్రి సిబ్బంది కమ్రుద్దీన్ ,ఆకుల మల్లికార్జున్ రియాజ్ శానిటేషన్ సిబ్బంది రాజేందర్, సంతోష్ వివిధ కేడర్ల సిబ్బంది పాల్గొన్నారు

# జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్పై కీలక తీర్పు ఇచ్చిన రంగారెడ్డి కోర్ట్



**అక్షర విజేత రాజేంద్రనగర్** కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక ఆరోపణల కేసులో అరెస్ట్ అయినా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. జానీకి 4 రోజుల పోలీస్ కస్టడీ విధించింది రంగారెడ్డి కోర్టు.

థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దని.. అవసరమైతే న్యాయవాది సమక్షంలో విచారించాలని సూచించింది. దీంతో చర్లపల్లి జైల్లో ఉన్న జానీని.. నేటి నుంచి నాలుగు రోజుల పాటు కస్టడీకి తీసుకొని పోలీసులు ప్రశ్నించనున్నారు.

లేడీ కొరియోగ్రాఫర్ ఫిర్యాదుతో జానీ మాస్టర్ను పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టు అనుమతి నేపథ్యంలో జానీ మాస్టర్ నీ కస్టడీలోకి తీసుకునేందుకు పోలీసులు చర్లపల్లి జైలుకు వెళ్లారు. ఈనెల 28 వరకు నార్సింగి పోలీసులు ఆయన్ను ప్రశ్నించనున్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతిపత్రం అందజేసిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గ్రామంలో ప్రజలకు అందుబాటులో వైద్యం కోసం అస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహను స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,,ప్రజల వద్దకే పాలన అనే మన ప్రభుత్వంలో వెల్జాల్ గ్రామం మూడు మండలాల ప్రజలకు తక్కువ దూరంలోనే ఉంటుందని,కావున,ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేసి వెల్జాల్ గ్రామ మరియు పరిసర ప్రజల చిరకాల కోరిక తీర్చాలని మంత్రిగారిని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస్ మూర్తి,మాజీ ఉప సర్పంచ్లు, బి నర్సింలు,ఎంఎ అజీజ్,మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్,సీనియర్ నాయకులు సి .వెంకటరెడ్డి,పి. అశోక్ బాబు,మాజీ సింగల్ విండో డైరెక్టర్,తిరుమణి కృష్ణయ్య గౌడ్,యువ నాయకులు లకు మల్ల మల్లేష్, చింతకాయల లక్ష్మణ్,పుల్జాల విష్ణు తదితరులు పాల్గొన్నారు...

# నల్ జల్మిత్ర కార్యక్రమంపై శిక్షణ జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ సందీప్ కుమార్.




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** సోన్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో నల్ జల్మిత్ర కార్యక్ర మంపై గ్రామ మంచినీటి సహాయకులకు సోమవారం నుంచి నాలుగు రోజుల శిక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నీటి సరఫరా విభాగంలో పనిచేసే గ్రామ నీటి సహాయకు లకు నల్ జల్మిత్రలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ఈ ఈ సందీప్ కుమార్ అన్నారు. మొదటి రోజు చేతిపం పులు, బోరు మోటారు మరమ్మతులపై నైపుణ్య శిక్షణ నిచ్చారు. ఈ నెల 26 వరకు కొనసాగే శిక్ష ణలో సింగిల్, త్రీ ఫేజ్ మోటార్లు, ప్యానల్ బోర్డుల మర మ్మతులు, ఇంటింటి కుళాయి కనెక్షన్లు, నీటి సరఫరా, నిర్వహణ, నాణ్యత వంటి అంశా లపై శిక్షణ ఉంటుందని వివరించారు.

మిషన్ భగీరథ జలాలు ఎంతో స్వచ్ఛమైనవని, అందరూ ఈ నీటిని తాగాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. సోన్ లో మిషన్ భగీరథ నీటి సరఫరా సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్ కుమార్ మాట్లాడుతూ శుద్ధి చేసిన భగీరథ నీరు వృధా కాకుండా చూడాలని కోరారు. డి ఎల్ పి ఓ శ్రీనివాస్.

సీఈఓ. పి పి ఓ. సి ఈ జ్ఞాన్ కుమార్. ఈ ఈ మిషన్ భగీరథ సందీప్ కుమార్. ఎం వినోద్ బాబు.

ఎంపీ ఓ. డీఈ వినోద్, సోన్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ మరియు ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించుకోవడంలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-స్వచ్ఛత సేవా హీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక.**




**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** పర్యావరణాన్ని రక్షించుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ శశాంక అన్నారు.బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి కోదండ రామచంద్ర స్వామి దేవాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత సేవా హీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, ప్రతి రోజూ ప్రతి ఇంటి నుంచి అరకిలో చెత్తను సేకరించడం జరుగుతుంది అని,సేకరించిన చెత్త నుండి తడి పొడి చెత్తను వేరు చేసి రిసైకిలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంటి పరిసరాలను,గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలను కలెక్టర్ తిలకించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# వయో వృద్ధులకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్ :** తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం- 2007 ప్రకారం పెండింగ్ లో ఉన్న కేసులను ఆర్డీవోలు త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.

బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం నుండి అక్టోబర్ 1 తేదీన నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నేపథ్యంలో అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి సంబంధించి వారం రోజుల కార్యక్రమాల కార్యాచరణ వివరాల గోడ ప్రతులను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ వారం రోజులపాటు నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధులకు సంబంధించిన పలు కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధులకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చట్టంపై అవగాహన కల్పించడానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలలో అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఒకరోజు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో మొదటి రోజున సంబంధిత శాఖల అధికారులు, వయవృద్ధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గురువారం రోజున వృద్ధాశ్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, శుక్రవారం వయోవృద్ధుల హక్కులపై అవగాహన కల్పించడానికి ర్యాలీ, శనివారం జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు, సంక్షేమం, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తారన్నారు, ఆదివారంనాడు గ్రామపంచాయతీ కార్యదర్శులు వయోవృద్ధుల హక్కుల పైన వయోవృద్ధుల సంబంధించి చట్టాలపై కరపత్రాల ద్వారా అంగన్వాడి టీచర్ల ద్వారా పంపిణీ చేస్తారనిచెప్పారు. సోమవారం రోజున అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో గ్రాండ్ పేరెంట్స్ డే ను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం రోజున జిల్లాస్థాయి లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం వయోవృద్ధుల హక్కులను సంరక్షిస్తామని అందరి చేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, పరకాల ఆర్డీవో నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అతి త్వరలో సిద్ధం

## - ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయండి

**అక్షరవిజేత,హన్మకొండ బ్యూరో చీఫ్ :** ప్రముఖ ప్రజాకవి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణరావు పేరిట నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలో నిర్మాణం పూర్తయిన వాటర్ ఫౌంటెన్, లాన్ , ఫోటో, ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, ఆడిటోరియానికి సంబంధించిన ప్రొజెక్టర్ స్క్రీన్, సౌండ్ సిస్టం, విద్యుద్దీపాలు, వేదిక, కళాకారుల మేకప్ రూమ్, ర్యాంప్ లైట్స్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఏర్పాట్లకి సంబంధించిన పనులపై పలు సూచనలు చేశారు.ప్రారంభోత్సవ రోజున కార్యక్రమాల ఏర్పాట్లను గురించిన వివరాలను కూడా పిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం రోజున కార్యక్రమాల



ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ఈఈ భీమ్ రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యజ్ఞంలా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు.

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్వచ్ఛత హి సేవ
- కళాశాల పరిసరాలు పిచ్చి మొక్కలను స్వయంగా తొలగించిన ఎమ్మెల్యే శంకర్

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కనీస ధర్మమని.. ప్రజలు స్వచ్ఛందంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలబడాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ సహకారంతో జరుగుతున్న స్వచ్ఛతహి సేవ కార్యక్రమాలు ఒక యజ్ఞంలా చేపట్టాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్థానిక మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా పారతో పిచ్చి మొక్కలను కళాశాల ఆవరణలో తొలగించారు.ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పారిశుధ్య పనులను చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు.విద్యార్థులు కూడా కళాశాలను స్వయంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.అపరిశుభ్రంగా ఉన్న



పరిసరాలు అన్నింటిని పరిశుద్ధంతో వాటిని శుభ్రపరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న,కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,చెంది తిరుపతి రెడ్డి,అగనూరు బస్వం అప్ప శ్రీకాంత్ రెడ్డి,అందే మోహన్,గంగ్రాతి బాలరాజు గౌడ్,బచ్చలి నరేష్,ముబారక్ అలీ ఖాన్,క్యాసెట్ శీను తదితరులు పాల్గొన్నారు..

# ఫుడ్ సేఫ్టీ అవగాహన సదస్సు లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళ

## -ఆఫీసర్ ఆర్ కిరణ్ కుమార్




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట పట్టణంలో బుధవారం,జోనల్ ఫుడ్ కంట్రోలర్,సూర్యాపేట జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆర్ కిరణ్ కుమార్ కిరాణం షాప్ లలో ఆహార పదార్థాల రంగుల హానికరమైన కెమికల్స్ ఉపయోగించరాదని యాజమాన్యంను హెచ్చరించారు అలాగే వివిధ వ్యాపారాలకు లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రతి ఒక్క ఫుడ్ బిజినెస్ తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సూచించారు నాణ్యతలేని శుభ్రత పాటించి పలు దుకాణాల వారికి ఫుడ్ సేఫ్టీ షెడ్యూల్ నాలుగు కింద కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రకారం పళు ్ర నోటీసులు జారీ చేసారు

# జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు విడుదల చేసిన కూడా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటి



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పరిపాలన అనుమతుల పత్రాన్ని సెక్రటేరియట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి..ఎల్కతుర్తి జంక్షన్ వయ వరంగల్, సిద్దిపేట రహదారి కరీంనగర్ ని అనుసంధానం చేయడంలో ప్రధానమైనదని, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదే విధంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఎల్కాతుర్తి జంక్షన్ ని నాలుగులైన్ రహదారిగా మార్చడంకోసం పనులు ప్రారంభించారు. మంత్రి పొన్నం పేర్కొన్న ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్ బ్యూటిఫికేషన్ కోసం, హన్మకొండ జిల్లా కలెక్టర్,కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ సదరు రహదారిని సెప్టెంబర్ 12 నాడు సందర్శించి, ఎగ్జిక్యూటివ్స్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ని పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగింది. సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు సమర్పించిన రూ 1.53 కోట్లు "ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి" కోసం విడుదల చేయడం జరిగింది.

# పేకాట ఆడుతూ పట్టుబడ్డ వైద్యుల సతీమణులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పేకాట ఆడుతున్న ప్రముఖ వైద్యుల సతీమణులను పోలీసులు అరెస్టు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని 1వ టౌన్ పరిధిలోని సరస్వతి నగర్ లో గల నిలోఫర్ ఆసుపత్రిలోని 4 అంతస్తులో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో గోదాదేవి, గుమ్మల సౌందర్య, ధర్మ గడ్డ లత, కళావతి, రాచకొండ గంగలు పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు. వీరు డబ్బులను పణంగా పెట్టి పేకాట ఆడుతున్నారని వారి వద్ద నుంచి రూ. 15,100 నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.



Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com